
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రాజన్న సిరిసిల్ల
జిల్లా వార్తలు
5★★★
ఆదివారం 18 మే 2025



నేడు గంభీరావుపేటలో కేటీఆర్ పర్యటన

గంభీరావుపేట, మే 17 (ఆంధ్రజ్యోతి) : గంభీరావుపేట మండలంలో ఆదివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ పర్యటించనున్నారు. ఉదయం 11 గంటలకు మండలంలోని కోళ్లమద్దిలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొనను న్నారు. ఉదయం 11:30 గంటలకు మండ లంలోని లింగన్నపేట పంక్షన్ హాల్లో జరిగే దమ్మన్నపేట బీఆర్ఎస్ నాయకుడు అరుట్ల రాజిరెడ్డి కూతురు వివాహానికి కేటీఆర్ హాజరుకానున్నారు. మధ్యాహ్నం 12 గంట లకు మండలంలోని జగదాంబ తండాలో జరిగే భూక్య శంకర్ కుమారుడి పెళ్లికి కేటీ ఆర్ హాజరవుతారు.

దరఖాస్తుల ఆహ్వానం

వేములవాడ టౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి): ఈశ్వరగారి ముక్తేశ్వరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2024 సంవత్సరానికి సాహితీ అవార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని చైర్మన్ ఈశ్వరగారి నరహరిశర్మ ఒక ప్రకటనలో కోరారు. సామాజిక, సాహిత్య సేవా రంగాల లో గత కొన్నేళ్లుగా విశేష కృషి చేస్తున్న ఈశ్వరగారి ముక్తేశ్వరి ఫౌండేషన్ 2024లో ప్రచురించబడిన కళా, వ్యాస, కవితా, ఆధ్యా త్మిక సంపుటాల రచయితలు సాహిత్య అవా ర్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రచనలను మే 25వ తేదీలోగా మూడేసి ప్రతులను పంపించాలని, న్యాయ నిర్ణేతలు, సాహితీవేత్తల కమిటీ తుది నిర్ణయం ఉంటుందని, ఒక్కో విభాగానికి 10వేల116 నగదు పారితోషికంతో పాటు జ్ఞాపికతో వేము లవాడ ప్రధాన కార్యాలయంలో సత్కరించ నున్నట్లు తెలిపారు.

మామిడి పచ్చడి.. ధరాఘాతం..



- కాయలు, సరుకుల ధరల భారం
- నిల్వ పచ్చడి తగ్గించుకుంటున్న కుటుంబాలు
- మార్కెట్‌లో మామిడికాయల అమ్మకాల జోరు
- మహిళలు పచ్చళ్ల పనుల్లో బిజీబిజీ

(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల)

వేసవి వచ్చిందంటే.. మామిడికాయ రుచులు నోరూరిస్తాయి. ఈసారి మాత్రం మండుతున్న ఎండ లకు తోడు మామిడి కాయలు ప్రియంగానే మారాయి. దిగుబడి తగ్గి కాయ ధర పెరగగా, అందుకు అవసర మైన సరుకుల ధరలు కూడా పెరిగాయి. దీంతో నిల్వ పచ్చడి కొంత తగ్గినా పచ్చళ్ల తయారీతో ప్రతి ఇంట్లో



మహిళలు బిజీబిజీగానే కనిపిస్తున్నారు. ప్రాంతాల వారీగా పచ్చళ్లకు రకరకాల పేర్లు ఉన్నా మామిడి కాయ పచ్చడి అంటే అందరికి నోరూరుతుంది. అవకా య పచ్చడి రుచిచూస్తే ఎవరికైనా నాలుక జివ్వుమం టుంది. భోజనం చేసే సమయంలో అంచుకు మామి డి తొక్కు ఉంటే ఆ రుచే వేరుగా ఉంటుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లోని మార్కెట్‌తో పాటు మండ లాల్లో మామిడి కాయల అమ్మకాలు సందడిగా మారా యి. మామిడి కాయలను ముక్కలు చేయించుకోవడం, అందుకు కావాల్సిన సరుకుల కొనుగోళ్లతో మార్కెట్ క ళకళాడుతున్నా నిల్వ పచ్చడికి కావాల్సిన సరుకుల ధరలు చూసి కొనుగోలుదారులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ప్రతి సంవత్సరం 5 కిలోల వరకు నిల్వ పచ్చ డి చేసుకునే వారు కొంత మేరకు తగ్గించుకున్నారు.

భయపెడుతున్న ధరలు..

పచ్చళ్ల సీజన్ ఈసారి మామిడికాయలతో పాటు అందులోకి కావాల్సిన సరుకుల ధరలు భయపెడు తున్నాయి. చిన్న సైజు పచ్చడి మామిడికాయనే రూ.10 వరకు ధర పలుకుతోంది. కాస్త పెద్దరకం కాయ రూ.15 ఉంది. పొరుసు పచ్చడికి ఉపయోగించే కాయల ధర రూ.30 వరకు ఉన్నా యి. ఇక అందు లో కలిపే ధరలు కూడా పెరిగాయి. బ్రాండెడ్ పల్లి నూనె లీటర్ ప్యాకెట్ రూ. 145, నువ్వుల నూనె కిలో రూ.420, పచ్చళ్లకు వాడే కారం రూ.460 వరకు ధర పలు కుతోంది. మెంతిపొడి కిలో రూ.100, ఆవాలు కిలో రూ.110, జీలకర్ర కిలో రూ.400 ఉన్నాయి.

మామిడి పచ్చడితో ఆరోగ్యం..

మామికాయ పచ్చడిపై కొన్ని అపోహలు ఉన్నా.. ఆరోగ్యానికి ఎంతో మంచిది. రోజూ తగిన మోతాదులో పచ్చడి తింటే జీర్ణశక్తి పెంచడమే కాకుండా చలాకీగా ఉంటారని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఆవా లు లేకుండా మామిడి పచ్చడి ఉండదు. ఆవాలు జీర్ణ శక్తిని పెంచుతాయి. వర్షాకాలం, చలికాలం వేడిని కలి గిస్తుంది. జలుబు రాకుండా చేస్తుంది. శరీరంలోని నీర సాన్ని పోగొట్టి ఆకలిని పుట్టిస్తుంది. మెంతులు ఆవకా యలో కలపడం వల్ల శరీరానికి చలువ చేయడంతో పాటు మెంతులు మధుమేహ వ్యాధిని కూడా నివారి స్తుంది. మామిడికాయలో 37 కేలరీల శక్తి, విటమిన్ లలో ఏ, సీతోపాటు సోడియం అధికంగా ఉంటుంది. కోలస్ట్రాల్ ఉండకపోవడం వల్ల ఆరోగ్యానికి ఎలాంటి హానీ కలుగదు. ఒక కప్పు మామిడి పచ్చడిలో కొవ్వు 9 గ్రాములు, కార్బోహైడ్రేడ్ 3 గ్రాములు,

మిగతా 8వ పేజీలో

మద్యం మత్తులో వాహనాలు నడుపొద్దు..

- ఎస్పీ మహేశ్ బీ. గితే

సిరిసిల్ల క్రైం, మే 17 (ఆంధ్రజ్యోతి): మద్యం సేవించి వాహనాలు నడి పితే జైలు శిక్ష, జరిమానా తప్పదని ఎస్పీ మహేశ్ బీ గితే అన్నారు. శనివా రం జిల్లా పోలీసు కార్యాలయంలో గత నాలుగు నెలల డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల వివరాలను ఆయన వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా నాలుగు నెలల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 43 మందికి జైలు శిక్ష, 2161 మందికి జరిమానాలు విధించామన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతి రోజు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపడుతామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తుల డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిఫారసు చేస్తామన్నారు. మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదం డ్రులు బాధ్యత వహించాలన్నారు. వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలన్నారు. తాగి వాహనాలు నడపవద్దని, తద్వారా జరిగే ప్రమాదాలకు కుటుంబ ఆర్థిక పరిస్థితులు చితికిపోయే అం శాలపై పోలీసు శాఖ కౌన్సెలింగ్ ఇస్తుందన్నారు.

సీనియర్ సిటిజన్స్ సమస్యలను పరిష్కరించాలి

- ఆర్డీవో వెంకటేశ్వర్లుకు విజ్ఞప్తి



ఆర్డీవోను సన్మానిస్తున్న సీనియర్ సిటిజన్స్

సిరిసిల్ల టౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి) : పెండింగ్‌లో ఉన్న సీనియర్ సిటి జన్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చేపూరు బుచ్చయ్య అన్నారు. శనివారం సిరిసిల్ల పట్టణం ఆర్డీవో కార్యాలయంలో బదిలీపై వచ్చి విధులో చేరిన ఆర్డీవో వెంకటేశ్వర్లును సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి స్వాతగం పలుకుతూ సన్మానించారు. ఈ సంద ర్భంగా బుచ్చయ్య మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్‌కు సంబంధించిన కొన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలని ఆర్డీవో కు విన్నవించగా సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని ఆర్డీవో మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసి యేషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి జనపాల శంకరయ్య, ఉపాధ్యక్షుడు యేసు గుల ఎల్లయ్య, కోశాధికారి దొంత దేవదాస్, రాష్ట్ర ఈసీ సభ్యుడు శ్రీగాధ మైసయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కొనుగోళ్లను వేగవంతం చేయాలి



వివరాలను తెలుసుకుంటున్న డీఆర్డీవో శేషాద్రి

ఎల్లారెడ్డిపేట, మే 17 (ఆంధ్రజ్యోతి): కొనుగోళ్లలో జాప్యం లేకుండా వేగ వంతం చేయాలని డీఆర్డీవో శేషాద్రి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన సంద ర్శించారు. కొనుగోలు చేసిన ధాన్యం, రైతుల వివరాల నమోదును అడిగి తె లుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లను వేగవంతం చేయాలని డీఆర్డీవో శేషాద్రి అన్నారు. ఆయన వెంట ఇన్‌చార్జి డీపీఎం శ్రీని వాస్, ఏపీఎం మల్లేశం, సీసీ రమణ తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి..



బోర్‌వెల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సత్యం

బోయినపల్లి, మే 17 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే సమస్యను పరిష్కరిస్తున్నామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని రామన్నపేటలో తాగునీటి సమ స్య తలెత్తగా శనివారం బోరు బావి తవ్వకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్‌యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీమ్‌రెడ్డి మహేశ్వ ర్‌రెడ్డి, నాగుల వంశీ తదితరులు ఉన్నారు.

హిందూ ఏక్తా యాత్రకు తరలిరావాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు గోపి

సిరిసిల్ల రూరల్, మే 17 (ఆంధ్రజ్యోతి) : హనుమాన్ జయంతిని పురస్క రించుకుని కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈనెల 22న జరిగే హిందూ ఏక్తా యా త్రకు కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధుల తరలిరావాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి కోరారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం పట్టణ కమిటీ సమావేశం జరిగింది. కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు గోపి మాట్లాడుతూ కరీం నగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ నేతృ త్వంలో జరిగే హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో కరీంనగర్ పార్లమెంటరీ కో-కన్వీనర్ అడెపు రవీందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మ్యాన రాంప్రసాద్, బీజేవైఎం జిల్లాఅధ్యక్షుడు రాగుల రాజి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, జిల్లా అధికార ప్రతినిధి నవీన్ యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నాగుల శ్రీనివాస్, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కర్నే హరీష, ఉపాధ్యక్షురాలు పండుగ మాధవి, పట్టణ అధ్యక్షురా లు వేముల వైశాలి తదితరులు పాల్గొన్నారు.

రక్తపోటు నియంత్రణకు జీవనశైలిలో మార్పులు

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత

సిరిసిల్ల టౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి) : అధిక రక్తపోటు నియంత్రణకు జీవన శైలిలో మార్పులు చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత సూచించారు. శనివారం సిరిసిల్ల పట్టణం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మీ రక్తపోటును కచ్చితంగా కొలవండి దాన్ని నియంత్రిం చండి ఎక్కువ కాలం జీవించండి అనే నినాదంతో ప్రపంచ అధిక రక్తపోటు దినోత్సవం సందర్భంగా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రజిత మాట్లాడారు. 2017 జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం ప్రతి ఎనిమిది మంది భారతీయుల్లో ఒకరు రక్తపోటుతో బాధపడుతున్నట్లు గా గుర్తించారన్నారు. రక్తపోటు నుంచి ప్రజలను విముక్తులను చేయడం కోసమే రక్తపోటు నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. రక్తపోటు రాకుండా జీవనశైలిలో మార్పులు చేర్పులు చేసుకోవడం చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారని అన్నారు. ఆరోగ్యకరమైన ఆహారం, మంచి అలవాట్లు, ప్రతిరోజు వ్యాయామం చేస్తూ బరువును అదుపులో ఉంచుకుం టూ ఒత్తిడలకు దూరంగా ఉండడం వల్ల రక్తపోటును నిరోధించగలరని సూ చించారు. ఈ కార్యక్రమంలో డీఐవో సంపత్‌కుమార్, డాక్టం అతుల్, డాక్టర్ అంజలి ఆల్ఫ్రెడ్, డాక్టర్ అనిత, సిబ్బంది రాజ్‌కుమార్, లింగం, సత్యనారాయ ణ బాలయ్య, కార్తిక్ పాల్గొన్నారు.

ఉత్తమ పారా లీగల్ వలంటీర్‌గా కూర సంతోష్

ముస్తాబాద్, మే 17 (ఆంధ్రజ్యోతి) : ముస్తాబాద్ మండల ఉత్తమ పారాలీగల్ వలంటీర్‌గా కూర సం తోష్ ఎంపికయ్యారు. ఈసందర్భం గా జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీర జ చేతుల మీదుగా ప్రశంసా పత్రా న్ని శనివారం అందుకున్నారు. కూర సంతోష్‌ను అభినందించారు.



ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న సంతోష్

హిందూ ఏక్తా యాత్రలో భాగస్వాములు కావాలి

ఇల్లంతకుంట, మే 17 (ఆంధ్రజ్యోతి): హిందూ ఏక్తాయాత్రలో ప్రతి ఒక్క రు భాగస్వాములు కావాలని మండల ఇన్‌చార్జి గుజ్జ శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలకేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శనివారం సన్నాహక సమావేశం జరిగింది. మండలశాఖ అధ్యక్షుడు భూమల్ల అనీల్‌కుమార్, హిందూఏక్తా యాత్ర మండల కన్వీనర్ మామిడి హరీష్, నాయకులు నాగసముద్రాల సంతోష్, కొలనూరి ముత్తవ్వ, తిప్పారపు శ్రావణ్, గుంటి మహేష్, వజ్జపల్లి శ్రీకాంత్, కమలాకర్‌రావు, సుధీర్, కార్తీక్, వేణు, శ్రీకాంత్, అరుణ్, అనీల్ తది తరులు పాల్గొన్నారు.

- చందుర్తి : కరీంనగర్‌లో ఈనెల 22న నిర్వహించే హిందూ ఎక్కడ యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు మొకిలే విజేందర్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం హిందూ ఏక్తా యాత్ర సన్నాహక సమావేశం శనివారం నిర్వహించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొంచెట్టి రాకేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్, నాయకులు చిర్రం తిరుపతి, రాజశేఖర్, హనుమయ్య చారి, పత్తిపాక శ్రీని వాస్, మట్కాం మల్లేశం, చింత కుంటా సాగర్, తోట శంకర్, బద్దం తిరుమ లరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

సిరిసిల్ల కలెక్టరేట్, మే 17 (ఆంధ్రజ్యోతి): రాబోయే వానాకాలంలో జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం కలెక్ట రేట్‌లోని సమావేశ మందిరంలో రాబోయే వర్షాకాలం సీజనల్ వ్యాధు లు నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈసందర్భంగా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మాట్లాడుతూ రాబోయే వానాకాలంలో సీజనల్‌వ్యాధుల వ్యాప్తి జరుగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని సన్నద్ధం కావాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో, ప్రతి మున్సిపల్ వార్డులో నీరు నిల్వ ఉండే ప్రాంతాల ను గుర్తించాలని, అక్కడ నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. జ్వరాలు వచ్చాక ఇబ్బంది పడే కన్నా ముందుగా నియంత్రణ చర్యలు చేపట్టి రాకుండా చూసుకోవడం ఉత్తమమని కలెక్టర్ తెలిపా రు. ఇళ్లలో ఉన్న నీటి నిల్వలను గుర్తించి మాపింగ్ చేయాలని, అనంత రం అక్కడ నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు వెంటనే చేప ట్టాలని, ప్రతి మంగళ/శుక్ర వారాలలో డ్రైడే కార్యక్రమంలో వాటర్ లాగిన్ పాయింట్ల మరమ్మత్తుకు గ్రామీణ ఉపాధిహామీ నిధులు విని యోగించుకొని పనులు చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి వారం నీటి నిల్వ ప్రాంతాలను పరిశీలించాలని, నీరు అధికంగా నిలువ ఉన్న ప్రాంతాల్లో కీటక నాశన/యాంటీ లార్వా స్ప్రే చేయాలని, ఆయిల్ బాల్స్ వేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో ఉన్న డ్రైయిన్లను ఎప్పటికప్పుడు శుభ్రంచేయాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న మహిళా సంఘాలతో అవసర మైన మేర ఆయిల్‌బాల్ తయారుచేసి సన్నద్ధం కావాలన్నారు. జిల్లాలో లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అక్కడ అధికంగా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారులు గ్రామాలను సందర్శించాలన్నారు. ప్రజలకు ఆరోగ్యం, పరి శుభ్రత, దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై గ్రామ సభలలో సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలు, పట్టణాల్లో కరపత్రాలు, చెత్త సేకరణ వాహనాల ద్వారా విస్తృత ప్రచా రం నిర్వహించాలన్నారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరో గ్య స్థితిగతులను తెలుసుకొని, వైద్య సేవలు, అనుమానితుల నుండి రక్త నమూనాలు సేకరించి పరీక్షల నిమిత్తం పంపించాలన్నారు. జిల్లా లో ఉన్న ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డెంగ్యూ రాపిడ్ టెస్ట్‌లు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా కూలిపోయే స్థితిలోఉన్న పాడైపోయిన భవనాలు, పాత బడిన భవనాలను తొలగించాలని ఆదేశించారు. ప్రతి మంగళవారం శుక్రవారం డ్రై డే కార్యక్రమం కింద నిల్వ ఉన్న నీరు తొలగించాలని, ఇంటిలో నీరు నిల్వ ఉంచుకోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత, జిల్లా పంచాయతీ అధికారి శరీఫుద్దీన్, ఎంపీ వోలు, పంచాయతీ సెక్రెటరీలు సంబంధిత వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ బదిలీ, సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

- మంత్రుల పర్యటనలో నిర్లక్ష్యం వహించినందుకు వేటు..



పుష్పలత

రుద్రంగి, మే 17 (ఆంధ్రజ్యోతి) : రుద్రం గి మండల కేంద్రంలో శుక్రవా రం మంత్రుల పర్యటనలో నిర్ల క్ష్యం వహించిన ఓ అధికారిని సస్పెండ్ చేయ గా, మరో అధికారిని బదిలీ చేశారు. మండ ల కేంద్రంలో ఈనెల 16న భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహించగా మంత్రు లు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ కార్య క్రమంలో నిర్లక్ష్యం వహించిన తహసీల్దార్ కార్యలయానికి చెందిన సీనియర్ అసిస్టెం ట్ సంతోష్‌ను సస్పెండ్ చేయగా, తహసీల్దా ర్ శ్రీలతను బదిలీ చేశారు. కలెక్టర్ కార్యా లయంలో విధులు నిర్వహిస్తున్న పుష్పలత రుద్రంగి తహసీల్దార్‌గా శనివారం బాధ్యత లు చేపట్టారు.

మంచం పట్టిన పల్లెలు

ఒళ్లునొప్పులు, జ్వరాలతో బాధపడుతున్న గ్రామస్థులు





ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోగుల హారిక, వెంకటి

వీర్నపల్లి, మే 17 (ఆంధ్రజ్యోతి): వీర్నపల్లి మండలంలోని కంచర్ల, మద్దిమల్లతో పాటు పల్లెలు విష జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఒళ్లునొప్పులు, జలుబుతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. స్థానికంగా సరైన ప్రభుత్వ వైద్యం అందకపోవడంతో ఎల్లారెడ్డి పేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిని ఆశ్రయిస్తు న్నారు. అక్కడ వేలాది రూపాయలు ఖర్చు చేసి ఆర్థికంగా చితికిపోతున్నారు. మందులు వాడుతున్నంత సేపు బాగానే ఉన్నా మందు లు ఆపిన తరువాత మళ్లీ తిరగబడుతున్న పరిస్థితి. మొదట ఒళ్లు నొప్పులతో ప్రారంభమై ఆ తర్వాత జ్వరం వచ్చి తగ్గకపోవడంతో బాధితులు బాగా నీరసించి మంచానికే పరి మితమవుతున్నారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయి. గ్రామాల్లో వారం రోజుల నుంచి జ్వరాలతో సతమతమవుతున్నా జిల్లా వైద్యాధికారులు వైద్యశిబిరం ఏర్పాటు చేసి సిబ్బందితోనే నామ మాత్రపు సేవలందిస్తూ చేతులు దులుపుకొం టున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. జ్వరం వచ్చిందని వెళ్తే మాత్రలు ఇచ్చి సరిపెడుతు న్నారని గ్రామస్థులు పేర్కొంటున్నారు. గ్రామ స్థులు అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్య శిబిరం ఏర్పాటు చేశామని మండల వైద్యాధి కారి డాక్టర్ సరియా అంజుమ్ పేర్కొన్నారు. బాధితులు ఎక్కువ కావడంతో వారి నుంచి రక్తనమూనాలను సేకరిస్తున్నామన్నారు.డెంగీ, టైఫాయిడ్, మలేరియా లక్షణాలు కనిపించ డంతో రక్త పరీక్షలు నిర్వహించగా నెగిటివ్ వస్తున్నాయని తెలిపారు. కంచర్లలో ఒక డెం గ్యూ కేసు మాత్రమే నమోదయిందన్నారు.

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పెచ్చులూడుతున్న పైకప్పు

- భయాందోళనలో రోగులు, సిబ్బంది



ప్రమాదకరంగా ఉన్న పైకప్పు

సిరిసిల్ల టౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి భవనంలో పైకప్పు పెచ్చులూడుతున్నా అధికారులకు పట్టింపు లేకుం డా పోయిందని రోగులు ఆందోళనలకు గురి అవుతున్నారు. పేదోడికి ఏ చిన్న రోగం వచ్చిన పరుగులు తీసి వైద్యం చేయించుకొనే ప్రభుత్వం ఆసుపత్రికి వెళ్లాలంటే రోగులు భయపడుతున్నారు. మరోవైపు సిబ్బం ది కూడా భయపడుతూనే పనులు నిర్వహిస్తున్నారు. కొన్ని నెలలుగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని సూపరెంటెండెంట్ కార్యాలయం ముం దు, సిబ్బంది పనిచేసే కార్యాలయంలో, ఓపీ నుంచి మొదటి అంతస్తు కు వెళ్లే మెట్ల మార్గంలో స్లాబ్ పెచ్చులూడి ప్రమాదకరంగా మారిన పట్టించుకునే వారేలేరు. మొదటి అంతస్తులోని కంటి, దంత వైద్యుల గది మొదటి అంతస్తులో ఉండగా చికిత్స కోసం వెళ్లే రోగులు ఊడిన పెచ్చులు ఎక్కడ పైన పడుతాయోనని భయం భయంగా వెళ్తూవస్తు న్నారు. ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి మరమ్మ తులు నిర్వహించాలని రోగులు కోరుతున్నారు.

కలెక్టర్‌కు నివేదిక పంపించాం..

- లక్ష్మీనారాయణ, సూపరింటెండెంట్

ఆసుపత్రి మొదటి అంతస్తులో అక్కడక్కడ స్లాబ్ పెచ్చులూడి పడిపోయాయి. ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకు న్నాం. జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపించాం. త్వరలోనే మరమ్మతులు జరుగుతాయి.

భక్తజన సంగమం

- వైభవంగా సరస్వతి పుష్కరాలు
- మూడో రోజు లక్ష మందికిపైగా వచ్చినట్టు అంచనా
- కాళేశ్వరం దారిలో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్



పుష్కర ఘాట్ వద్ద భక్తుల రద్దీ



పుష్కరస్నానానికి వస్తున్న భక్తులు

భూపాలపల్లి, మే 17 (ఆంధ్రజ్యోతి): త్రివేణి సంగమం.. భక్తజన సంద్రమైంది. సరస్వతి పుష్కరాలకు మూడో రోజు భక్తజనం పోటెత్తారు. వారాంతపు సెలవులు రావడంతో శనివారం భక్తుల సంఖ్య ఊహించని స్థాయిలో పెరిగింది. కాళేశ్వర పరిసరాలు వేలాది వాహనాలతో కిక్కిరిసి పోయాయి. మూడోరోజైన శనివారం లక్ష మందికి పైగా భక్తులు పుణ్యస్నానాలచరించారు. పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

● అకాల వర్షంతో ఇబ్బందులు

శుక్రవారం అర్ధరాత్రి భారీ వర్షం కురవడంతో కాళేశ్వరం పరిసరాలన్నీ చిత్తడిగా మారి పార్కింగ్ పాయింట్లు నిరుపయోగంగా మారాయి. మహదేవపూర్ నుంచి కాళేశ్వరం వచ్చే దారిలో సుమారు ఏడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం ఏర్పడింది. అయినప్పటికి భక్తులు కాలినడకన పుష్కరఘాట్లకు చేరుకుని పుణ్యస్నానాలు ఆచరించారు. పుష్కరఘాట్ సమీపంలో ఏర్పాటు చేసిన టెంట్ సిటీలో కొన్ని గదులు స్వల్పంగా ఒరిగాయి. గాలి తీవ్రతకు భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన టెంట్లు, చలువ పందిళ్లు కూలిపోయాయి. శనివారం ఉదయం నుంచే పుష్కరాలకు వచ్చే భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వచ్చింది. ఈ క్రమంలో మహదేవపూర్-కాళేశ్వరం మధ్యలో సుమారు ఏడు కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఊహించని స్థాయిలో వాహనాలు రావడం, సిబ్బంది అప్రమత్తంగా లేకపోవడం ట్రాఫిక్‌జాంకు కారణమైంది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిన విషయాన్ని తెలుసుకున్న భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు యత్నించారు.

పుష్కరాలకు వీఐపీల తాకిడి..

మూడోరోజు పుష్కరాలకు వీఐపీల తాకిడి పెరిగింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పుణ్యస్నానాలాచరించారు. వీరితో పాటు ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, ఠాకూర్ మక్కాన్ సింగ్ తదితరులు కూడా ఉన్నారు. అంతకుముందు ఉపముఖ్యమంత్రి భట్టి తన సోదరుడితో కలిసి త్రివేణి సంగమం వద్ద తమ పితృదేవతలకు పిండ ప్రదానాలు చేశారు. మంత్రి శ్రీధర్‌బాబు దగ్గరుండి పుష్కర ఏర్పాట్లను పర్యవేక్షించారని ప్రశంసించారు. మంచి మనసుతో అమ్మవారిని కోరుకుంటే అన్ని సిద్ధిస్తాయని, అమ్మ చల్లని చూపు ప్రజలపై ఉంటుందని, పుష్కర స్నానంతో సకల పాపాలు తొలగుతాయన్నారు. పుష్కరాలకొచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగం మంచి సదుపాయాలు కల్పించిందని కితాబిచ్చారు.



పిండ ప్రదానం చేస్తున్న భక్తులు







ఐటీ రిటర్న్స్‌ను అన్ని కోణాల్లో తనిఖీ చేయాలి

వరంగల్ వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ శశిధరచారి

కరీంనగర్ క్రైం, మే 17(ఆంధ్రజ్యోతి): వ్యాపారులు దాఖలు చేసిన ఐటీ రిటర్న్స్‌ను అన్ని కోణాల్లో తనిఖీ చేసి అసెస్మెంట్ ఆర్డర్ పాస్ చేయాలని వరంగల్ వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ శశిధర చారి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జీఎస్టీపై కరీంనగర్ ఉమ్మడి జిల్లా వాణిజ్య పన్నుల శాఖకు సంబంధించిన అసిస్టెంట్ కమిషనర్ స్థాయి నుంచి జూనియర్ అసిస్టెంట్ వరకు జీఎస్టీ అవగాహన సదస్సు శనివారం కరీంనగర్ లోని ఒక హోటల్‌లో నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా వరంగల్ వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ శశిధరచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడిట్ చేసేటప్పుడు వ్యాపారస్తుడు ఎంత వ్యాపారం చేశాడు? ప్రతి నెల దాఖలు చేసిన రిటర్న్స్‌లో సంవత్సరానికి ఎన్ని లక్షల టర్నవర్ చేశాడనేదానికి బట్టి వ్యాపారస్తుని వ్యాపారానికి సంబంధించిన అసెస్మెంట్ ఆర్డర్ పాస్ చేయాలన్నారు. కరీంనగర్ వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ కే రవికుమార్ మాట్లాడుతూ వ్యాపారస్తులు గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసిన సందర్భంలో వాణిజ్య పన్నుల శాఖకు సంబంధించిన ఏసీటీఓ అధికారి పూర్తిస్థాయిలో అన్నిరకాల తనిఖీ తర్వాత లైసెన్స్ జారీ చేయాలని అన్నారు.

ఎస్‌యూలో సజావుగా డిగ్రీ పరీక్షలు

గణేశ్‌నగర్, మే 17(ఆంధ్రజ్యోతి): శాతవాహన విశ్వ విద్యాలయంలో మే 14 నుంచి బీఏ, బీకాం, బీఎస్సీ రెండో, నాలుగో, ఆరో సెమిస్టర్ పరీక్షలు సజావుగా కొనసాగుతున్నాయని విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య ఉమేష్ కుమార్ తెలిపారు. శనివారం కరీంనగర్ పట్టణంలోని డిగ్రీ కళాశాలల్లో పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. పరీక్షలు ముగిసిన అనంతరం మూల్యాంకనం త్వరగా చేపట్టి ఫలితాలను సకాలంలో విడుదల చేయాలని పరీక్షల నియంత్రణ అధికారి సురేష్‌కుమార్‌ను ఆదేశించారు.

గుడుంబా పట్టివేత

కరీంనగర్ క్రైం, మే 17(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ రూరల్ మండలంలోని జూబ్లీ నగర్‌లో కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ పోలీసులు శనివారం దాడులు చేసి 2 లీటర్ల గుడుంబా పట్టుకున్నారు. సంపంగి రమేష్ వద్ద గుడుంబాతో పాటు 15 కిలోల బెల్లం, 10 కిలోల పటికను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. అనంతరం కరీంనగర్ రూరల్ తహసీల్దార్ ఎదుట లక్ష రూపాయల పూచీకత్తుపై బైండోవర్ చేశామని పేర్కొన్నారు.

● నగునూర్ గ్రామ పరిధిలో శనివారం బహిరంగ ప్రదేశంలో శనివారం మద్యం తాగుతున్న తిరుపతి, సంపత్, హరికృష్ణను పట్టుకున్నట్లు, ఒక్కొక్కరికి 500 రూపాయలు జరిమానా విధించినట్లు కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ ఎస్సై విజయభాస్కర్ తెలిపారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

ఎల్లారెడ్డిపేట, మే 17 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ లో తాళం వేసి ఉన్న ఈరవేణి శివకుమార్ ఇంటిలో గుర్తుతెలియని వ్యక్తులు శనివారం చోరీకి పాల్పడ్డారు. ఇంటి తాళాలు పగలగొట్టి లోనికి ప్రవేశించిన చోరులు బీరువాను ధ్వంసం చేశారు. వస్తువులను చిందరవందరగా పడేశారు. 15 తులాల బంగారు, 50 తులాల వెండి ఆభరణాలను ఎత్తుకెళ్లారు. శివకుమార్ ఉపాధి గల్ఫ్ దేశానికి వలస వెళ్లాడు. అతడి భార్య లతిక పిల్లలతో కలిసి ఉంటోంది. 12 రోజుల క్రితం కామారెడ్డి జిల్లా అంబర్‌పేటలోని పుట్టింటికి వెళ్లింది. చుట్టుపక్కల వారికి ఉదయం ఇంటి తాళం పగలగొట్టి కనిపించడంతో ఆమెకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.

ఆటో ఢీకొని వృద్ధుడికి గాయాలు

వీణవంక, మే 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వల్భాపూర్ గ్రామ శివారులో ద్విచక్రవాహనాన్ని ఆటో ఢీకొట్టింది. వీణవంక నుంచి జమ్మికుంట వైపువెళ్తున్న ఆటో ఎదురుగా వస్తున్న టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ద్విచక్రవాహనం నడుపుతున్న కల్వల రాజిరెడ్డికి తీవ్రగాయాలయ్యాయి. రాజిరెడ్డి కూమారుడు సదాశివరెడ్డి ఫిర్యాదు మేరకు ఆటోడ్రైవర్ రజాక్‌పై కేసు నమోదు చేసి నట్టు ప్రొబేషనరీ ఎస్ఐ సాయికృష్ణ తెలిపారు.

ధర్మపురిలో వృద్ధుడి ఆత్మహత్య

ధర్మపురి, మే 17 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి గోదావరి నది పుష్కరఘాట్ వద్ద కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన రాయిశెట్టి సాయిలు (60) అనే వృద్ధుడు శనివారం ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య రెండు సంవత్సరాల క్రితం చనిపోగా అప్పటి నుంచి తీవ్రమైన మనోవేదనకు గురి అవుతున్నాడు. శుక్రవారం ఇంట్లో నుంచి ధర్మపురికి వచ్చి గోదావరి పుష్కర ఘాట్‌లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి ఆచూకీ కోసం గాలిస్తున్న కుమారుడు రాయిశెట్టి భిక్షపతి జగిత్యాల ఆస్పత్రిలో ఉన్న మృతదేహాన్ని గుర్తించి ధర్మపురి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మృతదేహాన్ని కొడుకుకు అప్పగించినట్టు ఎస్సై ఉదయ్ తెలిపారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సుభాష్‌నగర్, మే 17(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని టీఎన్‌జీవో భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులు, రిటైర్మెంట్ గ్రాట్యూటీ, పెన్షనరీ బెనిఫిట్స్, హెల్త్‌కార్డులు, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు వంటి సమస్యలు పెండింగిల్‌లో ఉన్నాయన్నారు. 204 సంఘాలతో ఏర్పడిన ఎంప్లాయిస్ జేఏసీ నాయకులతో కలిసి అనేకసార్లు ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చామన్నారు. సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్‌రెడ్డి ఐఏఎస్‌లతో కూడిన త్రీమెన్ కమిటీని నియమించారని, ఆ కమిటీకి జేఏసీ పక్షాన ఆర్థికపరమైన అనేక సమస్యలు వివరించామని అన్నారు. మరో 15 రోజుల్లో కమిటీ ప్రతీ సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు ఇస్తున్న జీతభత్యాలు, బోనస్‌లను ఇతర అదనపు బెనిఫిట్స్‌గా పరిగణించకూడదని ముఖ్యమంత్రిని కోరారు. ఉద్యోగుల హక్కులను కాలరాసే విధంగా ఏ ప్రజాప్రతినిధి కూడా మాట్లాడకూడదన్నారు. ప్రజలు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న ఉద్యోగులను దోషులుగా ప్రజల ముందు నిలబెట్టకూడదని, అలాంటి చర్యలు సమంజసం కాదని అన్నారు. ఉద్యోగులను అక్కున చేర్చుకొని వారితో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే విధంగా ప్రభుత్వం పెద్దన్న పాత్ర పోషించాలన్నారు. ప్రభుత్వమే ఉద్యోగులపై బురదజల్లే ప్రయత్నం చేస్తే ఉద్యోగుల అసహనానికి, అసంతృప్తికి బాధ్యత వహించక తప్పదన్నారు. ఈ సమావేశంలో జిల్లా చైర్మన్ దారం శ్రీనివాస్‌రెడ్డి, జేఏసీ కార్యదర్శి సంగెం లక్ష్మణ్‌రావు, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి కాళీచరణ్, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహస్వామి, గూడ ప్రభాకర్‌రెడ్డి, సర్దార్ హర్మిందర్‌సింగ్, జిల్లా కోశాధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు ఒంటెల రవీందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మారుపాక రాజేశ్‌భరద్వాజ్, కార్యదర్శి వెలిచాల సుమంత్‌రావు, రూరల్ అధ్యక్షుడు కోడూరి వాస్తవిక్‌గౌడ్, కార్యదర్శి కొమ్మెర శ్రీనివాస్‌రెడ్డి, తిమ్మాపూర్ అధ్యక్షుడు పోలు కిషన్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్

వేగంగా వచ్చి డివైడర్‌ను ఢీకొట్టి

● కారులో బెలూన్‌లు తెరుచుకోవడంతో తప్పిన ప్రమాదం



ధ్వంసమైన కారు



ప్రమాదం ధాటికి కూలిన డివైడర్

జగిత్యాల అర్బన్, మే 17 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల పట్టణంలో శనివారం సాయంత్రం అతి వేగంగా వచ్చిన కారు డివైడర్‌కు ఢీకొనడంతో డివైడర్ కూలిపోగా కారు ముందు బాగం నుజ్జు నుజ్జు అయింది. కారులోని బెలూన్లు తెరుచుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. జగిత్యాల రూరల్ ఎంపీఓ, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కన్వీనర్ రవి బాబు కలెక్టర్ కార్యాలయం నుంచి ఇంటికి వెళ్తూ కారు అదుపు తప్పడంతో డివైడర్‌ను ఢీకొట్టారు. కారులో బెలూన్‌లు ఓపెన్ కావడంతో అతనికి ఎలాంటి గాయాలు కాకుండా బయటపడ్డారు.

అదుపుతప్పి బోల్తాపడ్డ కారు.. నలుగురికి స్వల్ప గాయాలు

తిమ్మాపూర్, మే 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇందిరానగర్ వద్ద శనివారం రాజీవ్‌రహదారిపై కరీంనగర్ వైపు వస్తున్న లారీని ఓవర్‌టెక్ చేయ బోయిన కారు అదుపుతప్పి బోల్తాకొట్టి డివైడర్ దాటి వేరేవైపు పడిపోయింది. కారులో ఉన్న నలుగురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.



బోల్తా పడ్డ కారు

పోలీసుల పేరు చెప్పి లూటీ

- జంటను బెదిరించి డబ్బు లాక్కున్న ఆగంతుకులు
- పోలీసులను ఆశ్రయించిన బాధితులు

వేములవాడ, మే 17 (ఆంధ్రజ్యోతి): వేములవాడకు రాజరాజేశ్వర స్వామి దర్శనం కోసం వచ్చిన ఓ జంటను పోలీసుల పేరిట బెదిరించి డబ్బు లాక్కున్న సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దపల్లి జిల్లా మంథని సమీపంలోని ఓ గ్రామానికి చెందిన తిరుపతి అనే వ్యక్తి తన స్నేహితురాలితో కలిసి ఈనెల 2వ తేదీన వేములవాడ రాజన్న దర్శించుకునేందుకు వచ్చి ఆలయ సమీపంలో ఉన్న గణేష్ లాడ్జ్‌లో అద్దెకు దిగారు. కొద్దిసేపటి తర్వాత నలుగురు వ్యక్తులు వీరి గదిలోకి బలవంతంగా ప్రవేశించి తాము పోలీసులమని చెప్పి ముగ్గురు లోనికి వెళ్లి ఒకరు బయట ఉండి గడియ పెట్టారు. గదిలోకి ప్రవేశించిన ముగ్గురు వ్యక్తులు జంటను చితక బాదడంతో పాటు మహిళతో అసభ్యంగా ప్రవర్తించినట్లు సమాచారం. పోలీసుల పేరు చెప్పి తిరుపతి ఫోన్ నుంచి 50 వేల రూపాయలు అదే మహిళ అకౌంట్‌కు ఫోన్‌పే చేయించి ఆ వెంటనే ఆమె ఏటీఎం కార్డును, ఇద్దరి సెల్‌ఫోన్‌లను, 25 వేల నగదును కూడా బలవంతంగా లాక్కుని వెళ్లిపోయినట్లు తెలిసింది. ఆ తర్వాత మహిళ ఏటీఎం కార్డు ద్వారా వేములవాడ పట్టణంలోనే మొత్తం ఐదు దఫాలుగా నగదు డ్రా చేశారని బాధితుడు తెలిపాడు. ఈ ఘటనపై బాధితుడు తిరుపతి ఈనెల 14వ తేదీన వేములవాడ పట్టణ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు.

మానవత్వం మరిచిన ఇంటి యజమాని

- ధర్మసత్రంలో ప్రాణం విడిచిన కార్మికుడు
- అంత్యక్రియల కోసం బంధువుల విరాళాలు
- ఆపన్న హస్తం కోసం భార్యపిల్లల వేడుకోలు



నవీన్ మృతదేహం



ఆదుకోవాలని వేడుకుంటున్న మృతుడి భార్య, పిల్లలు

సిరిసిల్ల టౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యం బారిన పడి మంచానికే పరిమితమైన భవన నిర్మాణ కార్మికుడి కుటుంబాన్ని ఇంటి యజమాని ఇల్లు ఖాళీ చేయించాడు. దాదాపు నెల రోజుల పాటు అనారోగ్యంతో బాధపడుతూ భవన నిర్మాణ కార్మికుడు వెంగళ నవీన్ (35) శనివారం ధర్మసత్రంలో మరణించాడు. మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... సిరిసిల్ల పట్టణానికి చెందిన వెంగళ నవీన్ నెహ్రూనగర్‌లో అద్దెకు ఉంటూ భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. నవీన్‌కు భార్య సరిత, కూతుర్లు అక్షయ(14), ఐశ్వర్య(12), వైశాలి (10) ఉన్నారు. కూలీ పనిచేస్తుండగా నవీన్ ఎడమ కాలుకు గాయమైంది. ఏప్రిల్ 15న నవీన్ నడవలేక పడిపోవడంతో కుటుంబ సభ్యులు సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా పరీక్షలు చేసిన వైద్యులు కాలి గాయంతో శరీరంలోని ఆర్గాన్స్ ఇన్‌ఫెక్షన్‌కు గురయ్యాయని, ఇంటికి తీసుకెళ్లమని చెప్పారు. నవీన్‌ను సిరిసిల్లకు తీసుకరాగా అద్దె ఇంటి యజమాని ఖాళీ చేయించడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. దీంతో సిరిసిల్ల నెహ్రూనగర్ అంబాభవాని దేవాలయం చైర్మన్ చిలుక నారాయణ దేవాలయంకు చెందిన ధర్మసత్రంలో ఆశ్రయం కల్పించాడు. దాదాపు నెల రోజుల పాటు మృత్యువుతో పోరాడిన నవీన్ శనివారం మృతి చెందాడు. అంతిమ సంస్కారాలు నిర్వహించ డానికి ఆ కుటుంబం వద్ద చిల్లిగవ్వ లేకపోవడంతో బంధువులు సేకరించిన విరాళాలతో రాత్రి అంత్యక్రియలు పూర్తి చేశారు. ఇంటి పెద్దదిక్కును కోల్పోయిన ఆ కుటుంబం ఆపన్న హస్తం అందించాలని వేడుకుంటోంది.

వేములవాడలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

వేములవాడ కల్చరల్, మే 17 (ఆంధ్రజ్యోతి): వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ కొనసాగుతోంది. వేసవి సెలవులు కావడంతో శనివారం ఉదయం నుంచే రాజన్న దర్శనం కోసం భక్తులు క్యూలైన్‌లో బారులు తీరారు. ఆయా క్యూలైన్‌ల ద్వారా ఆలయంలోకి చేరుకున్న భక్తులు శ్రీరాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని తరించారు. అనంతరం రాజన్నకు ఎంతో ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనబంధ ఆలయాల్లో కుంకుమ పూజలో పాల్గొన్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఉద్యోగులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

విద్యుదాఘాతంతో మాజీ సర్పంచ్ మృతి



విజయ్ కుమార్(ఫైల్)

సైదాపూర్, మే 17 (ఆంధ్రజ్యోతి): సైదాపూర్ మాజీ సర్పంచ్ కనుకుంట్ల విజయ్‌కుమార్(58) శనివారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయ్‌కుమార్ హనుమాన్ మాల ధరించాడు. శనివారం ఉదయం స్నానం చేసి ఇంటి సమీపంలో దండెం(తీగ)పై బట్టలు ఆరవేస్తుండగా విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతిచెందాడు. దండెం తీగకు విద్యుత్ ప్రసారం కావడంతో ప్రమాదం జరిగింది. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

వేములవాడ టౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనంపై రోడ్డు దాటుతున్న సమయంలో ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరు మృతిచెందిన సంఘటన వేములవాడ మున్సిపల్ పరిధిలోని నందికమాన్ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొలనూరు గ్రామానికి చెందిన కూన తిరుపతి(45) తన ద్విచక్రవాహనంపై వచ్చి కొడుముంజ అర్‌అండ్‌ఆర్ కాలనీలో జరుగుతున్న పెద్దమ్మ ఉత్సవాల్లో పాల్గొని తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో ఆర్టీసీ ఢీకొట్టింది. ఈ సంఘటనలో తిరుపతి అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

గిరిజనుడి ఆత్మహత్యాయత్నం

వీర్నపల్లి, మే 17 (ఆంధ్రజ్యోతి): పురుగుల మందు తాగి ఓ గిరిజనుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన వీర్నపల్లి మండలం బాబాయ్ చెరువు తండా లో శనివారం జరిగింది. గ్రామానికి చెందిన బానోతు సంతోష్ అటవీ ప్రాంతంలో ఇంటి నిర్మాణాన్ని చేపట్టాడు. అటవీ భూముల్లో నిర్మాణాలు చేపట్టడం చట్ట విరుద్ధమని ఫారెస్ట్ బీట్ అధికారి కిరణ్ బేస్ క్యాంప్ సిబ్బందితో అక్కడికి చేరుకొని పనులు అడ్డుకున్నారు. దీంతో మనస్థాపన చెందిన సంతోష్ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. స్థానికులు 108కి సమాచారం అందించడంతో సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. సంతోష్‌ను ఎస్సై ఎల్లయ్యగౌడ్ ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

దుకాణాల్లో మున్సిపల్ అధికారుల దాడులు

● ప్లాస్టిక్ వస్తువుల స్వాధీనం ● రూ. 23,000 జరిమానా

కోరుట్ల, మే 17 (ఆంధ్రజ్యోతి): కోరుట్ల పట్టణంలోని రెస్టారెంట్, హోటల్స్, బేకరీ, టిఫిన్ సెంటర్, ప్లాస్టిక్ ఏజన్సీలలో శనివారం మున్సిపల్ అధికారులు దాడులు నిర్వహించారు. దుకాణాలు, హోటలలో సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకుని వారిపై రూ. 23,000 జరిమానా విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నిషేధించారని, విక్ర యాలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు అశోక్, రాజేంద్ర ప్రసాద్, రికార్డు అసిస్టెంట్ జగదీష్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మహేష్, మున్సిపల్ సిబ్బంది రాజు, రమేష్, రాజేష్ పాల్గొన్నారు.

22న ఉమ్మడి జిల్లాస్థాయి హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలు

కరీంనగర్ స్పోర్ట్స్, మే 17 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 22న కొత్తపల్లిలోని అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో ఉమ్మడి జిల్లాస్థాయి అండర్-19 జూనియర్స్ బాలబాలికల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, బసరవేణి లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 28 నుంచి 30 వరకు నల్గొండ జిల్లా నకిరేకల్‌లో జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. క్రీడాకారులు జనన ధ్రువపత్రం, పదో తరగతి మెమో, ఒరిజినల్ ఆధార్‌కార్డుతో 22న సాయంత్రం 3 గంటలకు సంయుక్త కార్యదర్శి ఎన్.ప్రభాకర్, పీఈటీ శ్రీధర్‌కు రిపోర్టు చేయాలని తెలిపారు. ఇతర వివరాలకు ఫోన్. 9441925807, 8978995730 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

పాక్‌కు సైనిక రహస్యాలు

(మొదటి పేజీ తరువాయి)



జ్యోతి మల్హోత్రా

అక్కడి ఎలక్ట్రానిక్ సెన్సార్లను చిత్రీకరించి వాట్సాప్, టెలిగ్రామ్‌ల ద్వారా పాక్ ఏజెంట్లకు చేరవేసిందని పేర్కొన్నారు. ఈ కేసులో జ్యోతి మల్హోత్రాని శనివారం అరెస్టు చేయగా న్యాయస్థానం ఐదు రోజుల రిమాండ్ విధించింది.

ఇలా పట్టేశారు...

చిత్రీకరించిన సైనికపరంగా సున్నితమైన వీడియోల ఫుటేజీ మొత్తాన్ని ఆమె వెంటనే పాక్ హై కమిషన్ కార్యాలయం నుంచి భారత్ బహిష్కరించిన ఉద్యోగి అహ్‌సాన్ ఉర్ రహీమ్ అలియాస్ డానిష్ నంబరుకు పంపిస్తోందని హరియాణా-పంజాబ్ సైబర్ సెల్ పోలీసులు గుర్తించారు. పోలీసులు అరెస్టు చేసిన మరో ఐదుగురి వద్దా ఆ నెంబరును గుర్తించారు. 'ఆపరేషన్ గోస్ట్ సిమ్' పేరిట చేసిన పరిశోధనలో వీరందరిని గుర్తించి అధికారిక రహస్యాలు అక్రమంగా చేరవేసిన కేసులో అరెస్టు చేశారు.


ఇఫ్తార్ విందులో...

మల్హోత్రా గత ఏడాది మార్చిలో పోస్ట్ చేసిన ఓ వీడియోలో ఢిల్లీలోని పాక్ హై కమిషన్ కార్యాలయంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం కనిపిస్తోంది. ఇందులో అక్కడి ఏర్పాట్లను ఆమె ఎంతో మెచ్చుకున్నారు. పాకిస్థాన్ మరెన్నోసార్లు వెళ్లాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. పాక్ హై కమిషన్ ఉద్యోగి డానిష్‌తో సంభాషిస్తూ ఆమె ఆ వీడియోలో కనిపించారు. గతంలో తాము కలుసుకున్న సందర్భాలనూ ప్రస్తావించారు. అతడి భార్యతోనూ చనువుగా మాట్లాడారు. సాధారణ పరిచయాన్ని మించిన సన్నిహితత్వం వారి మధ్య కనిపించింది. కాగా జ్యోతి మల్హోత్రాతో పాటు మరో ఇద్దరు మహిళలు, ముగ్గురు యువకులను హరియాణా పోలీసులు ఈ కేసులో అరెస్టు చేశారు. వీరి నెట్‌వర్క్ హరియాణా, పంజాబ్ రాష్ట్రాలతోపాటు ఉత్తర భారతమంతా విస్తరించినట్లు భావిస్తున్నారు. 'ట్రావెల్ విత్ జో' పేరిట యూట్యూబ్ చానల్ నడుపుతోన్న జ్యోతి మల్హోత్రా 2023లో పాకిస్థాన్‌కు వెళ్లింది. ఆ సమయంలో ఢిల్లీలోని పాకిస్థాన్ హై కమిషన్ కార్యాలయంలో పనిచేసే డానిష్ ఆమెకు పరిచయమయ్యాడు. ఇతడు జ్యోతికి పలువురు పాకిస్థాన్ ఏజెంట్లను పరిచయం చేశాడు. వాట్సాప్, టెలిగ్రామ్, స్నాప్‌చాట్‌ల ద్వారా జ్యోతి వారితో టచ్‌లో ఉంది. షకీర్ అలియాస్ రాణా షహబాజ్ అనే పాక్ ఏజెంట్ వారిలో ఒకడు. అతడి నంబరును జాట్ రణ్‌ధావా పేరుతో జ్యోతి సేవ్ చేసుకుంది. సామాజిక మాధ్యమాల్లో పాక్ గురించి మంచిగా ప్రచారం చేసేందుకు ఈమెను ఉపయోగించుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఒక పాక్ ఏజెంట్‌కు బాగా దగ్గరయిన జ్యోతి అతడితో ఇండోనేషియా పర్యటనకూ వెళ్లింది. కాగా డానిష్‌ను ఈ నెల 13న కేంద్రం అవాంఛనీయ వ్యక్తిగా ప్రకటించి దేశం విడిచి వెళ్లాల్సిందిగా ఆదేశించింది. జ్యోతితో పాటు పంజాబ్‌లోని మలేర్‌కోట్లకు చెందిన మరో వితంతు మహిళ గుజాల(32) కూడా ఈ కేసులో కీలక నిందితురాలు. వీసా కోసం ఈ ఏడాది ఫిబ్రవరిలో పాక్ హై కమిషన్ కార్యాలయానికి వెళ్లిన ఆమెకు డానిష్ పరిచయమయ్యాడు. అతడితో తరచూ మాట్లాడుతూ ఉండేది. పెళ్లి చేసుకుంటానని డానిష్ ఆమెకు దగ్గర అయ్యాడు. ఏప్రిల్ 23న గుజాల మలేర్‌కోట్లకే చెందిన వితంతు మహిళ బాను నస్రీనను పాక్ హై కమిషన్ కార్యాలయానికి తీసుకువెళ్లగా డానిష్ ఆమెకు మరుసటి రోజే పాక్ వీసా ఇప్పించాడు. కాగా ఈ కేసులో అరెస్టయిన మరో ముగ్గురు వ్యక్తులు మలేర్‌కోట్లకు చెందిన యమీన్ మహమ్మద్, పటియాలలోని ఖల్సా కళాశాల విద్యార్థి దేవిందర్ సింగ్ ధిల్లాన్, నుహ్‌కు చెందిన అర్మాన్. యమీన్ డానిష్‌తో కలిసి ఆర్థిక, వీసా జారీ వ్యవహారాలు నడిపాడు. ధిల్లాన్ మే 12న తన ఫేస్‌బుక్ ఖాతాలో గన్, పిస్టల్ చిత్రాలను పోస్ట్ చేశాడు. దీంతో అతడిని అరెస్టు చేసిన పోలీసులు పలు కీలక వివరాలు రాబట్టారు. గత ఏడాది నవంబరులో కర్తార్‌పూర్ కారిడార్ ద్వారా పాక్ వెళ్లిన అతడు అక్కడ ఐఎస్ఐ ఏజెంట్లకు భారత్‌కు సంబంధించిన సున్నిత సమాచారాన్ని అందజేశానని వెల్లడించాడు. అందుకు తనకు పెద్దమొత్తంలో డబ్బు ముట్టిందని చెప్పాడు. పటియాల కంటోన్మెంట్ వీడియోలూ ఇతడు పాక్‌కు పంపినట్లు గుర్తించారు. అర్మాన్ సిమ్ కార్డులు సమకూర్చడం, డబ్బు పంపిణీ వ్యవహారాలు చేశాడు. అంతేగాక పాక్ ఏజెంట్ల సూచనల మేరకు డిఫెన్స్ ఎక్స్‌పో-2025ని కూడా సందర్శించాడు. కాగా నిందితులంతా తమ నేరాలను అంగీకరించారు. పాక్ ఏజెంట్లు సమాజంలో మతపరంగా, సామాజికంగా సున్నిత మనస్తత్వం గలవారిని గుర్తించి డబ్బు, ప్రేమ, పెళ్లి పేరిట వలలో వేసుకుంటున్నారని పోలీసులు తెలిపారు.

పాలస్తీనా ప్రజలంతా లిబియాకు?

వాషింగ్టన్, మే 17: ఇజ్రాయెల్ దాడుల్లో కకావికలమైన గాజా ప్రాంతం నుంచి పాలస్తీనీయులను ఖాళీ చేయించేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ యంత్రాంగం కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. సుమారు పది లక్షల మంది పాలస్తీనా ప్రజలను శాశ్వతంగా లిబియాకు తరలించనున్నట్టుగా అమెరికా అధికార వర్గాలను ఉటంకిస్తూ.. ఎన్‌బీసీ న్యూస్ కథనాన్ని ప్రచురించింది. దీనికి సంబంధించి లిబియా ప్రభుత్వంతో అమెరికా సీనియర్ అధికారులు చర్చలు జరుపుతున్నారని పేర్కొంది. పాలస్తీనా ప్రజల తరలింపునకు బదులుగా అమెరికా ఫ్రీజ్ చేసిన వేల కోట్ల రూపాయల లిబియా నిధులను విడుదల చేస్తామని ప్రతిపాదించినట్టు తెలిపింది. పూర్తిగా విధ్వంసమైన గాజా పరిస్థితి ఏమీ బాగోలేదని, ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారని, వారిని ఖాళీ చేయించి.. దానిని స్వేచ్ఛా ప్రాంతం(ఫ్రీడమ్ జోన్)గా అభివృద్ధి చేస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గతంలోనే ప్రకటించడం గమనార్హం. మరోవైపు పాలస్తీనా తమ మాతృభూమి అని, దాన్ని రక్షించుకునేందుకు ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమని పాలస్తీనా హమాస్ సీనియర్ అధికారి బసెమ్ స్పష్టం చేశారు. లిబియాలో సుమారు 14 ఏళ్ల క్రితం అంతర్యుద్ధం చెలరేగింది. అప్పటి నుంచీ ఆ దేశంలో పరిస్థితి అస్తవ్యస్తంగానే ఉంది. లిబియా పశ్చిమ ప్రాంతంలో అబ్దుల్ హమీద్ నేతృత్వంలో, తూర్పు ప్రాంతంలో ఖలీఫా హఫ్తార్ నేతృత్వంలో పాలన కొనసాగుతోంది. మొత్తం దేశంపై పట్టు కోసం ఈ రెండు వర్గాల మధ్య అంతర్యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఇదిలా ఉండగా, ఆపరేషన్ 'గిడియాన్స్ చారియట్స్' పేరుతో ఇజ్రాయెల్ శనివారం గాజాపై విరుచుకుపడింది. ఈ దాడుల్లో 100 మంది మరణించారు. గాజా భూభాగంలో యుద్ధాన్ని ఉధృతం చేయడంలో భాగంగా అపహరణకు గురైనవారి విడుదలతో పాటు హమాస్‌ను ఓడించడం వంటి లక్ష్యాలను సాధించడానికే ఈ ఆపరేషన్ చేపట్టినట్లు ఇజ్రాయెల్ సైన్యం 'టెలిగ్రాం'లో పోస్టు చేసింది.

ట్రంప్ నోట మళ్లీ జీరో టారిఫ్ మాట!



న్యూయార్క్, మే 17: భారత సుంకాల విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి అక్కసు వెళ్లగక్కారు. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై 100 శాతం సుంకాలను తగ్గించుకోవడానికి భారత్ సిద్ధంగా ఉందంటూ మళ్లీ మొదలెట్టారు. ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందం కోసం తానేమి తొందరపడటం లేదని చెప్పారు. తాజాగా ఓ న్యూస్ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. 'ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటి. వారు వ్యాపారాలు చేయడాన్ని దాదాపు అసాధ్యం చేస్తున్నారు. ప్రతీకార సుంకాల నేపథ్యంలో అమెరికాకు 100% సుంకాలు తగ్గించుకునేందు (జీరో టారిఫ్‌ల) కు సిద్ధంగా ఉన్నారు. ఆ దేశంతో త్వరలోనే వాణిజ్య ఒప్పందం అమల్లోకి రానుంది. ఈ విషయంలో నాకేం తొందరలేదు. మాతో ఒప్పందానికి చాలా దేశాలు ముందుకొస్తున్నాయి. అందరితో ఒప్పందాలంటే మా వల్ల కాదు. ప్రస్తుతం భారత్‌తో చర్చలు జరుగుతున్నాయి' అంటూ వ్యాఖ్యానించారు. ఇదివరకు ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలే చేయగా.. భారత్ తోసిపుచ్చింది.

'నీట్' ఫలితాల విడుదలపై మద్రాస్ హైకోర్టు స్టే

చెన్నై, మే 17(ఆంధ్రజ్యోతి): 'నీట్' ఫలితాల విడుదలపై మద్రాసు హైకోర్టు స్టే విధించింది. దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర యూజీ వైద్య కోర్సులకు మే 4న నీట్‌ను నిర్వహించారు. పరీక్ష జరుగుతున్న సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఇబ్బందిపడిన తమకు మళ్లీ పరీక్ష నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేయాలంటూ తిరువళ్లూర్, రాణిపేట జిల్లాలకు చెందిన 13మంది విద్యార్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాలను విచారించిన మద్రాసు హైకోర్టు... ఫలితాల విడుదలపై స్టే విధించింది.

మా ఎయిర్‌బేస్‌లను భారత్ దెబ్బతీసింది



నూర్‌ఖాన్ వైమానిక స్థావరంపై దాడి చేసింది

- తొలిసారి అంగీకరించిన దాయాది దేశం
- దాడుల విషయం ఆర్మీచీఫ్ అర్ధరాత్రి తెలిపారు
- ధ్రువీకరించిన ప్రధాని షెహబాజ్ షరీఫ్

న్యూఢిల్లీ, మే 17 : ఆపరేషన్ సిందూర్ దెబ్బ బలంగా తగిలిన విషయం ఎట్టకేలకు దాయాది దేశం అంగీకరించింది. తమ వైమానిక స్థావరాలపై భారత్ దాడులు జరిపిందని పాకిస్థాన్ తొలిసారి ఒప్పుకొంది. రావల్పిండిలోని నూర్‌ఖాన్ సహా పలు ప్రాంతాల్లోని ఎయిర్‌బేస్‌లపై ఈ దాడులు జరిగాయని పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ స్వయంగా ధ్రువీకరించారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు, ఎయిర్‌బేస్‌లపై విరుచుకుపడిన విషయం తెలిసిందే. తమ ఎయిర్‌బేస్‌లు లక్ష్యంగా దాడులు జరిగినట్టు ఈ నెల 10వ తేదీ తెల్లవారుజామున, 2.30 గంటలకు, ఆర్మీ చీఫ్ మునీర్ ఫోన్‌చేసి తనకు తెలిపారని షెహబాజ్ వివరించారు. ఆయన ప్రకటనకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. ఆ వీడియోను అనుసరించి.. ప్రధాని షరీఫ్ శుక్రవారం రాత్రి ఓ కార్యక్రమంలో మాట్లాడారు. భారత క్షిపణులు తమ లక్ష్యాన్ని చేరుకున్నాయని ఆయన అంగీకరించారని పాకిస్థాన్‌కు చెందిన జియో న్యూస్‌ను ఉటంకిస్తూ ఏఎన్ఐ వార్తాసంస్థ తెలిపింది. భారత్ దాడులను ఎదుర్కొనేందుకు స్వదేశీ సాంకేతికతతోపాటు చైనా తయారీ జెట్లను వైమానిక దళం ఉపయోగించిందని తెలిపారు. కాగా, పాక్ ప్రధాని వ్యాఖ్యల వీడియోను బీజేపీ నేత అమిత్ మాలవీయా 'ఎక్స్'లో పంచుకున్నారు. "నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్ సహా ఇతర స్థావరాలను భారత్ పేల్చివేసిందని స్వయంగా పాకిస్థాన్ అంగీకరించింది. పాక్‌లో బాగా లోపలకు చొచ్చుకెళ్లి మనం జరిపిన క్షిపణి దాడుల వార్తలతో అర్ధరాత్రి ప్రధాని షెహబాజ్ షరీఫ్ నిద్రలేశారు. ఆపరేషన్ సిందూర్ విధ్వంస విస్తృతి ఏ స్థాయిలో ఉన్నదనేది ఇది తెలియజేస్తోంది" అని ఆయన తెలిపారు.

లోకం తీరు



తుర్కియేకు అమెరికా 'సైడ్ విండర్' క్షిపణులు

న్యూఢిల్లీ, మే 17 : తుర్కియేకు 304 మిలియన్ డాలర్ల విలువైన క్షిపణులను విక్రయించే ఒప్పందానికి ఇటీవల ఆమోదం తెలిపిన అమెరికా.. ఆ ఒప్పందంలో భాగంగా 60 ఏఐఎం-9ఎక్స్ సైడ్ విండర్ క్షిపణులను సరఫరా చేయనుంది. స్వల్ప శ్రేణి ఎయిర్ టు ఎయిర్ క్షిపణి అయిన సైడ్ విండర్‌ను ఎఫ్-16వీ యుద్ధ విమానాల్లో వినియోగించవచ్చు. గగనతలంలో యుద్ధ విమానాల మధ్య జరిగే పోరులో ఈ సైడ్ విండర్ క్షిపణులు అత్యంత ప్రభావం చూపుతాయి. తుర్కియే ఇటీవల 40 ఎఫ్-16వీ విమానాలను సమకూర్చుకోగా.. ఈ సైడ్ విండర్‌లతో ఆ దేశ వాయుసేన మరింత బలోపేతం కానుంది. అయితే, భారత్‌కు వ్యతిరేకంగా ఇటీవల పాకిస్థాన్‌కు డ్రోన్లు, క్షిపణులు అందజేసిన తుర్కియే.. ఈ సైడ్‌విండర్‌లను కూడా పాక్‌కు ఇచ్చే ప్రమాదం ఉంది.

బ్రహ్మోస్ క్షిపణుల కోసం మరో 20 సుఖోయ్ విమానాల అప్‌గ్రేడ్

న్యూఢిల్లీ, మే 17: పాకిస్థాన్, చైనాలకు కంటి మీద నిద్ర లేకుండా చేసేందుకు మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకున్నది. ఆపరేషన్ సిందూర్‌లో పాక్ వెన్ను విరవడంలో బ్రహ్మోస్ క్షిపణులు కీలక పాత్ర పోషించిన నేపథ్యంలో బ్రహ్మోస్-ఏ క్షిపణులను మోసుకెళ్లేందుకు వీలుగా మరో 20 సుఖోయ్ యుద్ధ విమానాలను అప్‌గ్రేడ్ చేయాలని కేంద్రం నిర్ణయించింది. దీంతో బ్రహ్మోస్-ఏ క్షిపణులను మోసుకెళ్లే సామర్థ్యం గల సుఖోయ్ యుద్ధ విమానాల సంఖ్య 60కి చేరుకుంది. ఈ బాధ్యతను హెచ్ఏఎల్‌కి అప్పగించారు. ప్రస్తుతం 2.5-టన్నుల బ్రహ్మోస్-ఎ క్షిపణిని సుఖోయ్ విమానం మోసుకెళ్లగలుగుతుంది. ఇక నుంచి 2.8 టన్నుల బ్రహ్మోస్-ఎ క్షిపణిని 400 కి.మీలకు పైగా దూరంలోని లక్ష్యాన్ని ఢీకొట్టేలా సుఖోయ్ విమానాలను అభివృద్ధి చేస్తారు.

కాంగ్రెస్‌ను కాదని థరూర్‌కు పట్టం

(మొదటి పేజీ తరువాయి)

మా పార్టీ అధ్యక్షుడు ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీని.. అఖిలపక్షం బృందాలకు పేర్లను పంపాలని కోరారు. కేంద్ర మాజీ మంత్రి ఆనంద్ శర్మ, లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష ఉపనేత గౌరవ్ గొగోయ్, రాజ్యసభ ఎంపీ సయ్యద్ నాసిర్ హుస్సేన్, లోక్‌సభ ఎంపీ రాజా బ్రార్ పేర్లను రాహుల్‌గాంధీ ప్రతిపాదించారు. కేంద్రం మాత్రం ఏకపక్షంగా శశిథరూర్ పేరును ప్రకటించింది. దీన్ని బట్టి, ముందుగానే పేర్లను నిర్ణయించుకుని, నామమాత్రంగా ఖర్గే, రాహుల్‌ను పేర్లివ్వాలని అడిగారని స్పష్టమవుతోంది" అని వ్యాఖ్యానించారు. ట్రంప్ మధ్యవర్తిత్వ ప్రకటనపై మోదీ మౌనం వీడడం లేదని ఎద్దేవా చేశారు.



థరూర్, రవిశంకర్, బైజయంత్, సంజయ్‌కుమార్ ఝా, కనిమొళి, సుప్రియా సూలే, శ్రీకాంత్ శిందే

ఆ ఏడుగురు ఎంపీలు వీరే..

ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించబోమనే సందేశాన్ని ఐక్య రాజ్య సమితి(ఐరాస) భద్రతామండలిలోని సభ్య దేశాలతోపాటు.. ఇతర ప్రధాన భాగస్వామ్య దేశాలకు వివరించేందుకు కేంద్ర ప్రభుత్వం శనివారం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఒక్కో బృందంలో ఆరేడుగురు ఎంపీలతో పాటు.. సీనియర్ దౌత్యవేత్తలు, మాజీ రాయబారులుంటారు. ఈ బృందాలకు.. ఏడుగురు ఎంపీలు నేతృత్వం వహిస్తారు. వీరిలో నలుగురు అధికార ఎన్డీయే కూటమి, మరో ముగ్గురు విపక్ష ఇండియా కూటమి పార్టీల పార్లమెంట్ సభ్యులు. ఈ జాబితాలో శశిథరూర్(కాంగ్రెస్), రవిశంకర్‌ప్రసాద్(బీజేపీ), బైజయంత్ పాండా(బీజేపీ), సంజయ్‌కుమార్ ఝా(జేడీయూ), కనిమొళి(డీఎంకే), సుప్రియా సూలే(ఎన్‌సీపీ-శరద్‌పవార్), శ్రీకాంత్ శిందే(శివసేన) ఉన్నారు. ఈ నెల 22 తర్వాత ఈ బృందాలు విదేశాలలో పర్యటించే అవకాశాలున్నాయి. పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది చనిపోవడం, పాక్‌పై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్', పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉగ్రవాదంపై ఈ బృందాలు విదేశాలలో ప్రచారం చేస్తాయి.

పీవీ బాటలో మోదీ!

దౌత్య యుద్ధంపై మాజీ ప్రధాని పీవీ బాటనే ఇప్పుడు మోదీ ఎంచుకున్నట్లు తెలుస్తోంది. 1994లో కశ్మీర్‌లో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందంటూ పాకిస్థాన్ దుష్ప్రచారం చేసింది. జెనీవాలోని ఐక్య రాజ్య సమితి మానవ హక్కుల కమిషన్‌లో తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. దాంతో పీవీ అప్పటి విపక్ష నేత వాజ్‌పేయి నేతృత్వంలో ఓ ప్రతినిధి బృందాన్ని జెనీవాకు పంపించారు. ఆ బృందంలో అప్పటి జమ్మూకశ్మీర్ సీఎం ఫరూక్ అబ్దుల్లా, సల్మాన్ ఖుర్షీద్, హమీద్ అన్సారీ ఉన్నారు. వీరి దౌత్య నీతితో పాక్ ప్రవేశపెట్టిన తీర్మానం వీగిపోయింది. 2008లో కూడా ముంబై ఉగ్రదాడుల్లో పాక్ ప్రమేయముందనే సందేశాన్ని ప్రపంచదేశాలకు అందించేందుకు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ బృందాలను పంపారు. ఇప్పుడు మోదీ కూడా.. పాక్ కుతంత్రాలపై ప్రపంచానికి వివరించే ప్రయత్నం చేస్తున్నారు.

డీ4 వ్యవస్థ కోసం బీఈఎల్, ఆర్మీ మధ్య ఒప్పందం

డ్రోన్ దాడులను సమర్థవంతంగా అడ్డుకునేందుకు దోహదపడే ఇంటిగ్రేటెడ్ డ్రోన్ డిటెక్షన్ అండ్ ఇంటర్‌డిక్షన్ సిస్టమ్ (ఐడీడీఐఎస్ లేదా డీ4)కు సంబంధించి భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్), భారత ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ శుక్రవారం ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఈ వ్యవస్థను మేక్ ఇన్ ఇండియాలో భాగంగా డీఆర్‌డీవో, బీఈఎల్‌లు సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. శత్రు డ్రోన్లను గుర్తించడంతోపాటు ట్రాక్ చేయడం, ధ్వంసం చేయడానికి ఐడీడీఐఎస్‌ను అభివృద్ధి చేశారు. ఇది గగనతల ముప్పుల నుంచి రక్షణ కల్పించడంలో కీలకంగా మారుతోంది. గత ఏప్రిల్ 7 తర్వాతి నుంచి అదనంగా రూ.572 కోట్ల విలువైన ఆర్డర్లను పొందినట్టు బీఈఎల్ వెల్లడించింది. సంస్థ పొందిన ప్రధాన ఆర్డర్లలో ఐడీడీఐఎస్‌తో పాటు సాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ రేడియో(ఎస్‌డీఆర్), జామర్లు, విడిభాగాలు వంటివి ఉన్నాయి.

రాష్ట్రపతికి గడువు.. కేంద్రమే పెట్టింది!



2016లో రెండు మెమోలు జారీ చేసిన కేంద్ర హోంశాఖ

- రాష్ట్రాల బిల్లుల మీద 3 నెలల్లోపు ఆమోదం తెలుపాలని రాష్ట్రపతికి సూచన
- ఆ మెమోలనే ప్రస్తావించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, మే 17: రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించి పంపిన బిల్లుల మీద గవర్నర్లు, రాష్ట్రపతి నిర్ణీత గడువులోపు ఆమోదముద్ర వేయాలని పేర్కొంటూ సుప్రీంకోర్టు తీర్పునివ్వటం మీద రాష్ట్రపతి తాజాగా ఆక్షేపణ తెలిపిన విషయం తెలిసిందే. అయితే, బిల్లుల ఆమోదం గడువు విషయంలో సుప్రీంకోర్టు కొత్తగా ఏమీ చెప్పలేదని, కేంద్రప్రభుత్వం గతంలో స్వయంగా విడుదల చేసిన కొన్ని అధికారిక ఉత్తర్వులనే ప్రస్తావించి, వాటిని అమలు చేయాలని నిర్దేశించిందని తాజాగా వెల్లడైంది. ప్రభుత్వ నిర్ణయాల్లో జాప్యాన్ని నివారించటం కోసం.. బిల్లులను రాష్ట్రపతి మూడు నెలల్లోపు ఆమోదించాలని సూచిస్తూ కేంద్ర హోంశాఖ 2016లో రెండు మెమోలు జారీ చేసింది. తీర్పును వెలువరించిన సందర్భంగా జస్టిస్ జేబీ పార్థివాలా వీటి గురించి ప్రస్తావిస్తూ.. 'గవర్నర్ సిఫార్సు మేరకు అందిన బిల్లుల మీద మూడు నెలల్లోపు రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని కేంద్ర హోంశాఖ పేర్కొన్న గడువు సముచితమైనదేనని భావిస్తున్నాం' అని స్పష్టం చేశారు. ఈ మేరకు 2016 ఫిబ్రవరి 4వ తేదీన కేంద్ర హోంశాఖ జారీ చేసిన తొలి మెమోను సుప్రీంకోర్టు తన తీర్పులో ఉదహరించింది. 'స్పష్టమైన నిబంధనలున్నప్పటికీ, రాష్ట్రాల బిల్లులకు సంబంధించి అనవసర జాప్యం జరుగుతోంది. దీనిని నివారించటానికి, రాష్ట్రాల నుంచి బిల్లు అందిన మూడు నెలల్లోపు తుది నిర్ణయం తీసుకోవాలి. దీనిని కచ్చితంగా పాటించాలి' అని ఈ మెమో స్పష్టంగా పేర్కొనటం గమనార్హం. అంతేకాదు, రాష్ట్రాల నుంచి వచ్చిన బిల్లులలోని అంశాల ఆధారంగా సదరు బిల్లులను సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖలకు పంపటంలో కేంద్రహోంశాఖ మధ్యవర్తిగా వ్యవహరిస్తుందని, బిల్లులోని భాష, పదాల కూర్పు, రాజ్యాంగపరమైన ఆమోదాన్ని కలిగి ఉందా? అన్నవాటిని పరిశీలించటానికి కేంద్ర న్యాయ శాఖకు పంపాలని ఆ మెమో పేర్కొంది. బిల్లును అందుకున్న మంత్రిత్వశాఖ 15 రోజుల్లోపు తన స్పందన హోంశాఖకు తెలియజేయాలని, జాప్యం జరిగితే అందుకు కారణాలు తెలపాలని స్పష్టం చేసింది. నెలలోపు ఎటువంటి స్పందన లేకపోతే, సదరు శాఖకు ఆ బిల్లు మీద అభ్యంతరాలు లేవని భావించాలని తెలిపింది.

నెలలోపు రాష్ట్రాలు వివరణ ఇవ్వాలి

2016 ఫిబ్రవరి 4వ తేదీనే కేంద్రహోంశాఖ జారీ చేసిన రెండో మెమోను కూడా సుప్రీంకోర్టు తన తీర్పులో ఉదహరించింది. బిల్లు మీద సంబంధిత కేంద్ర మంత్రిత్వశాఖకు ఏమైనా అభ్యంతరాలున్నా, మరిన్ని వివరాలు కావాలని భావించినా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కచ్చితంగా తెలియజేయాలని, రాష్ట్ర ప్రభుత్వాలు నెలలోపు వివరణ ఇవ్వాలని ఈ మెమో పేర్కొంది. నిర్ణయాత్మక ప్రక్రియలో ఉన్న వివిధ భాగస్వాములకు గడువు విధించటం అనేది.. రాజ్యాంగ విధులను నిర్దేశించే ఆర్టికల్ 201కు ఏ రకంగానూ విరుద్ధం కాదని జస్టిస్ పార్థివాలా స్పష్టం చేశారు. ఆర్టికల్ 201 ప్రకారం రాష్ట్రపతి పరిశీలనకు గవర్నర్ పంపిన బిల్లులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని గతంలో వచ్చిన సర్కారియా, పూంచీ కమిషన్లు చేసిన సిఫార్సులకు తగినట్లుగానే 2016లో కేంద్రం జారీ చేసిన మెమోలు ఉన్నాయని నిపుణులు గుర్తు చేస్తున్నారు.

నేడు నింగిలోకి నిఘా నేత్రం



- పీఎస్ఎల్వీ-సీ61 రాకెట్ ద్వారా ఈవోఎస్-09 ఉపగ్రహ ప్రయోగం

సూళ్లూరుపేట, మే 17(ఆంధ్రజ్యోతి): సరిహద్దుల్లో నిరంతర నిఘా కోసం ఉద్దేశించిన ఈవోఎస్-09 (రీశాట్-1బీ) ఉపగ్రహాన్ని పీఎస్ఎల్వీ-సీ 61 రాకెట్ నేడు నింగిలోకి మోసుకెళ్లనుంది. తిరుపతి జిల్లాలోని శ్రీహరికోట షార్ అంతరిక్ష కేంద్రం నుంచి ఆదివారం ఉదయం 5.59 గంటలకు ఈ ప్రయోగం జరగనుంది. శనివారం ఉదయం 7.59 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించారు. 22 గంటల పాటు ఈ కౌంట్‌డౌన్ కొనసాగుతుంది. ఒకటో ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ-సీ 61 రాకెట్ అంతరిక్షంలోకి దూసుకెళ్లనుంది. కాగా, రాకెట్‌లో ద్రవ ఇంధనం, హీలియం, నైట్రోజన్ గ్యాస్‌ను నింపే కార్యక్రమాన్ని శాస్త్రవేత్తలు పూర్తిచేశారు. ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ శుక్రవారం రాత్రి షార్‌కు చేరుకొని ప్రయోగ వేదిక పైనున్న పీఎస్ఎల్వీ-సీ 61 రాకెట్‌ను పరిశీలించారు. రీశాట్-1బీ ఉపగ్రహం బరువు 1,696.24 కిలోలు. దేశ భద్రత, సైనిక అవసరాల కోసం దీన్ని ప్రయోగిస్తున్నారు. భారత్‌కు ఇప్పటికే అంతరిక్షంలో 50కి పైగా ఉపగ్రహాలు ఉన్నాయి. ఈ రాడార్ ఇమేజింగ్ శాటిలైట్ వాటితో జత కలవనుంది. ఇప్పటికే కార్టోశాట్-1 ఉపగ్రహం లోయర్ ఎర్త్ ఆర్బిట్‌లో తిరుగుతూ చిత్రాలు అందిస్తోంది. అయితే అది రాత్రివేళల్లో ప్రతికూల వాతావరణంలో ఉపయోగపడటం లేదు. తాజాగా పీఎస్ఎల్వీ-సీ 61 రాకెట్ ద్వారా ప్రయోగించే ఈవోఎస్-09 ఉపగ్రహంలో అమర్చిన సీ-బ్యాండ్ సింథటిక్ ఎపర్చర్ రాడార్ ద్వారా ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా అధిక రెజల్యూషన్‌తో కూడిన భూ ఉపరితల చిత్రాలు లభిస్తాయి.

ఐదేళ్ల దాకా సేవలు

ఈ ఉపగ్రహం ఐదేళ్ల సేవలందించనుంది. పాకిస్థాన్‌తో పాటు చైనా సరిహద్దుల్లోని సున్నిత ప్రదేశాలపై ఈ ఉపగ్రహం కన్ను ఉంటుంది. దేశ సరిహద్దు రక్షణే కాకుండా వ్యవసాయం, అటవీ, భూగర్భం, ప్రకృతి వైపరీత్యాలపై ఎప్పటికప్పుడు సమాచారం చేరవేస్తుంది. రీశాట్-1బీ ఉపగ్రహం కక్ష్యలోకి చేరిన 101 నిమిషాల తరువాత తన పని ప్రారంభిస్తుంది.

ముంబైలో ఇద్దరు ఐఎస్ సభ్యుల అరెస్ట్

న్యూఢిల్లీ, మే 17: ఇస్లామిక్ స్టేట్(ఐఎస్) ఉగ్ర సంస్థకు చెందిన నిద్రాణ దళాల(స్లీపర్ మాడ్యుల్)తో సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తులను జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) అరెస్ట్ చేసింది. అబ్దుల్లా ఫయాజ్ షేక్ అలియాస్ డైపర్‌వాలా, తల్హా ఖాన్ 2023లో మహారాష్ట్రలోని పుణెలో ఐఈడీ తయారీ, పరీక్షలకు సంబంధించిన కేసులో నిందితులు. రెండేళ్లుగా తప్పించుకు తిరుగుతున్నారు. వీరిపై నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ అయ్యింది. వీరి సమాచారం ఇచ్చిన వారికి ఎన్ఐఏ రూ.3 లక్షల చొప్పున నగదు బహుమతిని ప్రకటించింది. తాజాగా వీరిద్దరూ ఇండోనేషియా రాజధాని జకర్తాలో తలదాచుకుంటున్నట్లు సమాచారం అందుకున్న ఎన్ఐఏ.. బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్ సాయంతో అరెస్టు చేసింది. ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎన్ఐఏ వీరిని అదుపులోకి తీసుకుంది.

జన్యువును మార్చి.. మృత్యువును ఏమార్చి!

- అమెరికాలో 7 నెలల చిన్నారికి అరుదైన 'జన్యు సవరణ' చికిత్స
- భారత సంతతి వైద్యుడు కిరణ్ ముసునూరు కీలకపాత్ర



కిరణ్ అండ్ రెబెక్కా

వాషింగ్టన్, మే 17: అమెరికాలోని పెన్సిల్వేనియాకు చెందిన చిన్నారి కేజే మల్డూన్. పుట్టుకతోనే ఏదో అనారోగ్యం. పరీక్షలు చేసిన వైద్యులు 'సీపీఎస్ 1'గా పిలిచే అరుదైన జన్యులోపంగా గుర్తించారు. సగటున ప్రతి 13 లక్షల మందిలో ఒకరికి మాత్రమే వచ్చే సమస్య. ఇలా పుట్టిన చిన్నారుల్లో చాలా మంది కొన్ని నెలల్లోనే చనిపోతారు. ఒకవేళ బతికినా మానసిక, శారీరక ఎదుగుదల సరిగా ఉండక.. జీవచ్ఛవంలా బతకాల్సిందే. లక్షల మందిలో ఒకరికి వచ్చే సమస్య కాబట్టి.. దీనిపై పెద్ద స్థాయిలో పరిశోధనలు, ఔషధాల తయారీ వంటివేవీ లేవు. కానీ.. అమెరికా వైద్య నిపుణులు అత్యంత అరుదైన జన్యు సమస్యకు.. అంతే వినూత్నమైన 'జన్యు సవరణ (జీన్ ఎడిటింగ్)' చికిత్స చేసి కేజే ప్రాణాలు నిలబెట్టారు. జన్యుమార్పిడి చికిత్సల్లో ఉపయోగించే క్రిస్పర్ విధానం సాయంతో.. ఆ చిన్నారిలోని జన్యువులోని రసాయనాల అమరికలో ఉన్న లోపాన్ని సవరించారు. ఇలా 'ఓ వ్యక్తిలోని జన్యులోపాన్ని వారికే ప్రత్యేకించిన (పర్సనలైజ్డ్/ కస్టమైజ్డ్ జీన్ ఎడిటింగ్ థెరపీ) చికిత్స'తో నయం చేయడం ప్రపంచంలో ఇదే మొదటిసారి.

సరికొత్త విధానంలో రూపొందించి..

కేజే పుట్టిన రెండు వారాలకే అతడి కాలేయ కణాల్లోని ఓ జన్యువులో లోపాన్ని వైద్యులు గుర్తించారు. జీవక్రియల్లో భాగంగా మన శరీరంలో ఉత్పత్తయ్యే అమ్మోనియా, ఇతర విష పదార్థాలను నిర్వీర్యం చేసే ఎంజైమ్‌ను కాలేయం ఉత్పత్తి చేయడానికి ఆ జన్యువే కీలకం. దానిలో లోపం వల్ల ఆ ఎంజైమ్ సరిగా ఉత్పత్తిగాక.. శరీరంలో విష పదార్థాలు పేరుకుపోయి.. మెదడు దెబ్బతింటుంది. కోమాలోకి వెళ్లిపోయి, చనిపోయే ప్రమాదం ఉంటుంది. దీనిపై ఫిలడెల్ఫియా పిల్లల ఆస్పత్రి నిపుణురాలు రెబెక్కా ఆర్లెన్స్ నిక్లాస్, పెన్సిల్వేనియా యూనివర్సిటీ వైద్య నిపుణుడు, భారత సంతతికి చెందిన కిరణ్ ముసునూరు బృందం ఫోకస్ చేసింది. వినూత్నమైన ప్రయోగాత్మక చికిత్స చేసేందుకు కేజే తల్లిదండ్రులు నికోల్, కైల్‌లను ఒప్పించింది. కణాల్లోని జన్యువులను కత్తిరించి.. ఏదైనా భాగాన్ని తొలగించడానికి, అవసరమైతే అతికించడానికి వీలయ్యే 'క్రిస్పర్ కాస్9' విధానాన్ని వినియోగించింది. కేజే కాలేయ కణాలను సేకరించి పరిశోధన చేసింది. అతడి కాలేయ కణాల్లోకి చొచ్చుకెళ్లి.. లోపం ఉన్న జన్యుభాగాన్ని మార్చేలా ఆదేశాలు ఇచ్చే పదార్థాన్ని రూపొందించింది. ఇందుకోసం సుమారు ఆరు నెలల సమయం పట్టింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో కేజే (అప్పటికి ఏడు నెలల వయసు)కు దానితో చికిత్స చేసింది. రెండు నెలల పాటు పూర్తిగా పర్యవేక్షణ చేసి, చికిత్స విజయవంతమైందని తేల్చింది. ఇప్పుడు కేజే పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్టు ప్రకటించింది. జన్యుపరమైన సమస్యలతో బాధపడుతున్నవారికి ప్రత్యేకించిన చికిత్సలు చేసేందుకు ఈ ప్రయోగం మార్గం సుగమం చేసిందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

వేసవి శిక్షణ.. భవితకు నిచ్చెన..


కబడ్డీ నేర్చుకుంటున్న బాలికలు


వ్యాయామం చేస్తున్న విద్యార్థులు


శిక్షణకు హాజరవుతున్న విద్యారులు

ఇల్లంతకుంట, మే 17 (ఆంధ్రజ్యోతి) : వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటున్నారు. తమకు నచ్చిన ఆటలలో మెళకువలను నేర్చుకుంటున్నారు. విద్యార్థులకు సెలవులు రావడంతోనే గాలిపెల్లి గ్రామంలోని ఈతరం యువజన సంఘం వారు సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో శిక్షణ ఉంటుందని, ఆసక్తి కలిగిన వారు రావాలని కోరారు. ఈనెల 2నుంచి కబడ్డీ, వాలీబాల్‌తో పాటు ఇండోర్ గేమ్స్‌లో ఉచిత శిక్షణ ప్రారంభించారు. ఆసక్తి కలిగిన విద్యార్థులకు డ్రాయింగ్‌పై అవగాహన కల్పిస్తున్నారు. ఆటలకు అవసరమైన ఆట వస్తువులను సమకూర్చారు. ప్రభు త్వం సైతం ఇదే ఆవరణలో శిక్షణను కొనసాగించాలని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సాన బాబుకు సూచించింది. ప్రతిరోజు ఉద యం, సాయంత్రం విద్యార్థులకు వివిధ విభాగాల్లో శిక్షణ ఇస్తుండటంతో గాలిపెల్లి, నర్సక్కపేట, జవారిపేట తదితర గ్రామాలకు చెందిన 80 మంది విద్యార్థులు ప్రతిరోజు శిక్షణ శిబిరానికి హాజరవుతూ మెళకువలు నేర్చుకుంటున్నారు. ప్రధానోపాధ్యారాలు మేకల పావని, ఈతరం యువజన సంఘం అధ్యక్షుడు గోవికారి నరేష్, ప్రధానకార్యదర్శి ఎంద్ర సాయిగణేష్‌ల సహకారం మరువలేనిదని విద్యార్థులు పేర్కొంటున్నారు.

ఆటల్లో మెళకువలు నేర్చుకుంటున్నాం..

- సంజన, విద్యార్థి, గాలిపెల్లి



ప్రతిరోజు ఉదయం, సాయంత్రం శిక్షణ శిబిరంలో పాల్గొని పలు ఆటల్లో మెళకువలు నేర్చుకుంటున్నాం. శిబిరానికి వచ్చిన వెంటనే కొంత సేపు వ్యాయామం చేస్తాం. కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో మంచి ప్రతిభ కనబరుస్తున్నాను. వేసవి శిబిరంలో నేర్చుకున్నది భవిష్యత్తులో బాగా ఉపయోగపడుతుంది. వేసవి శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు ధన్యవాదాలు.

ఆటల్లో గాలిపెల్లికి ప్రత్యేకత ఉంది..

- అఖిల్, విద్యార్థి, గాలిపెల్లి



కబడ్డీ, వాలీబాల్ ఆటల్లో మా గ్రామానికి ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. వేసవి శిబిరంలో శిక్షణ తీసుకుంటున్నాను. సీనియర్ క్రీడాకారుల సహకారం లభిస్తోంది. భవిష్యత్తులో క్రీడల్లో గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని ఉంది. ప్రతిరోజు తప్పకుండా శిబిరానికి హాజరవుతున్నాను. ఆటల్లో మెళకువలు నేర్చుకోవడంతో పాటు స్నేహితులు కలుస్తున్నారు.

విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటున్నారు..

- సాన బాబు, వ్యాయామ ఉపాధ్యాయుడు, గాలిపెల్లి



గాలిపెల్లిలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటున్నారు. రాబోవు రోజుల్లో కబడ్డీ, వాలీబాల్ పోటీలలో మెరుగ్గా రాణిస్తారనే విశ్వాసం ఉంది. ఆసక్తిగల విద్యార్థులకు డ్రాయింగ్‌లో మెళకువలు నేర్పిస్తాం. శిబిరానికి 80మంది వస్తున్నారు. శిబిరం ఏర్పాటుచేసిన ఈతరం యువజన సంఘం, ప్రధానోపాధ్యారాలికి ధన్యవాదాలు.

మామిడి పచ్చడి.. ధరాఘాతం..

(5వ పేజీ తరువాయి)

క్యాలుషం, ఐరన్ వంటి పోషకాలు ఉంటాయి. కాగా, జిల్లా నుంచి విదేశాల్లో ఉన్న కుటుంబ సభ్యులకు కూడా మామిడి పచ్చడిని తయారుచేసి పంపిస్తుంటారు. భోజనప్రియులకు పచ్చడి లేకుంటే వెలితే అనిపిస్తుండగా, ఇక విదేశాల్లో ఉన్న వారికి ఎంతో ఇష్టాన్ని కనబరుస్తున్నారు. విదేశాలకు పంపించడానికి ప్రత్యేకంగా పచ్చడి తయారు చేసి ఇచ్చే వారికి కూడా ఈ సీజన్‌లో ఉపాధి లభిస్తోంది.

మామిడి పచ్చడి తయారీ ఇలా..

పచ్చళ్లలో అగ్రస్థానంలో ఉండేది మామిడి. వేసవికాలంలో ఎవరి ఇంట్లోనైనా మామిడి పచ్చడి ఘుమఘుమలు నోరూరిస్తాయి. ముక్కలు కొట్టిన కాయల ఊరబెడుతూ, ఊరిన తర్వాత వాటిలో ఎల్లిపాయలు, ఆవాలు వేసి పోప్ పెడుతుంటే వచ్చే వాసనే నోరూరిస్తుంది. మార్కెట్‌లో మంచి రకంగా ఉండే మామిడికాయలను తీసుకొని వాటిని ముక్కలుగా చేసుకుంటారు. సరిపోయేంత ఉప్పు, కారం, ఆవాల పొడి, జీలకర్ర, మెంతుల పొడిలు కలిపి ముక్కలకు పట్టించి ఊరబెడుతారు. తర్వాత వాటికి పోపు పెడతారు.

ధాన్యం కొనుగోళ్లపై ఏపీఎం నిలదీత

వీర్నపల్లి, మే 17 (ఆంధ్రజ్యోతి): వరి కోతలు పూర్తయి రెండు నెలలు కావస్తున్నా ధాన్యాన్ని ఎప్పుడు కొనుగోలు చేస్తారని వీర్నపల్లి మండలం వన్‌పల్లి రైతులు ఏపీఎం నర్సయ్యని నిలదీశారు. అకాల వర్షాలకు ధాన్యం మొలకలు వస్తున్నాయని మండిపడ్డారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం వర్షానికి తడిసి ముద్దవుతున్నా తూకం వేయడంలో సెంటర్ నిర్వాహకులు జాప్యం చేస్తున్నారని పేర్కొన్నారు. ధాన్యం వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లర్లకు తరలించాలని డిమాండ్ చేశారు. లేదంటే కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తామని రైతులకు ఏపీఎం నర్సయ్య హామీ ఇచ్చారు.

తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేయాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు

సిరిసిల్ల టౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి) : అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు అన్నారు. శనివారం సిరిసిల్ల పట్టణం కార్మిక భవనంలో విలేకరుల సమావేశంలో వేణు మాట్లాడారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో దాదాపు మూడు మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తిగా ప్రభుత్వం కొనుగోలుచేయడానికి చేస్తున్న ప్రయత్నాలను సీపీఐ అభినందిస్తుందన్నారు. రైతాంగం ఆరుగాలం పండించిన ధాన్యంను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన తర్వాత లారీల కొరత మూలంగా కొనుగోలు ఆలస్యం అయిందన్నారు. ధాన్యం అమ్ముకున్న రైతులు విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు కొనుగోలు చేయాలంటే అమ్ముకున్న ధాన్యం డబ్బులపైనే ఆశలు పెట్టుకుంటారని అన్నారు. మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో దాదాపు లక్ష టన్నుల మెట్రిక్ టన్నుల ధాన్యంను తక్కువ ధరకే దళారులు రైతుల నుంచి కొనుగోలు చేయడం వల్ల రైతులు లక్షలాది రూపాయాలు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ కల్లాల వద్ద ధాన్యం ఉండిపోవడం వల్ల అకాల వర్షాలతో ధాన్యం తడిసి రైతాంగం నష్టపోతుందన్నారు. తడిసిన మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వం చివరి గింజ వరకు మద్దతు ధరకే కొనగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పంతం రవి, నాయకులు మంద సుదర్శన్, మీసం లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఐఎంఏ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

వేములవాడ, మే 17 (ఆంధ్రజ్యోతి) : ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడాన్ని హర్షిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్లు శనివారం వేములవాడలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ నాగమల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అభినవ్, ఉపాధ్యక్షుడు డాక్టర్ చికోటి సంతోష్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా గైనకాలజిస్టుల అధ్యక్షురాలు డాక్టర్ నాగమల్ల పద్మలత, వైద్యులు మనోహర్, ఆనంద రెడ్డి, అనిల్ కుమార్, సంతోష్ చారి, నామాల ప్రదీప్, మహేందర్, సింధు, సంధ్య, వర్షారెడ్డి, న్యాయవాదులు జనార్ధన్, కిషోర్, మధు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్యలోపం..


వీర్నపల్లిలో ఇళ్ల మధ్య నిలిచిన నీరు

వీర్నపల్లి, మే 17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో మురికి కాలువలు కంపు కొడుతున్నాయి. పల్లెల్లో ప్రత్యేక పాలన గాడి తప్పడంతో పారిశుధ్య పనులు అస్తవ్యస్తంగా జరుగుతున్నాయి. చెత్తాచెదారం, మురికి నీరు రోడ్లపై పారుతోంది. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ భవనానికి సమీపంలో మురుగునీరు చెరువును తలపిస్తోంది. మురుగునీరు దుర్వాసన వెదజల్లడంతో పాటు, దోమల వ్యాప్తి పెరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. పందులు ఎక్కువగా ఉండడంతో వ్యాధులు వ్యాప్తి చెందుతాయని ప్రజలు జంకుతున్నారు.

వేములవాడ సబ్ కోర్టు పీపీగా రాజిరెడ్డి

వేములవాడ, మే 17 (ఆంధ్రజ్యోతి) : వేములవాడ సబ్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా గౌరు రాజిరెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఉత్తర్వులు జారీచేశారు. కరీంనగర్ ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు అడిషనల్ పీపీగా ఉన్న రాజిరెడ్డిని వేములవాడ సబ్‌కోర్టు ఇన్‌చార్జ్‌గా నియమించగా శనివారం ఆయన విధుల్లో చేరారు. వారంలో రెండు రోజులు వేములవాడ సబ్ కోర్టులో సేవలు అందిస్తానని ఆయన తెలిపారు.

అకాల వర్షం.. తడిసిన ధాన్యం..


సుద్దాల కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని చూపిస్తున్న రైతు


మంగళపల్లిలో వర్షానికి తడిసిన తూకం వేసిన బస్తాలు

కోనరావుపేట, మే 17 (ఆంధ్రజ్యోతి) : కోనరావుపేట మండలంలో శనివారం తెల్లవారుజామున అకాల వర్షం కురిసింది. సుమారు గంటపాటు భారీ వర్షం కురవడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యమంతా తడిసి ముద్దయింది. రాత్రంతా ధాన్యాన్ని కాపాడుకోవ


వెంకటాపూర్‌లో ఆరబెట్టిన ధాన్యం

డానికి కవర్లు కప్పడంతో ఇబ్బందులు పడ్డారు. తూకం వేసిన బస్తాలు కూడా తడిసిపోయాయి. మంగళపల్లి, సుద్దాల, వెంకట్రావుపేట తదితర గ్రామాల్లో ధాన్యం నీటిలో మునిగిపోయాయి. శనివారం ఉదయం రైతులు నీటిని తొలగిస్తూ ధాన్యాన్ని ఆరబెడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే ధాన్యాన్ని పంపించాలని రైతులు కోరుతున్నారు.

● ఎల్లారెడ్డిపేట, మే 17 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలంలో శుక్రవారం రాత్రి అకాల వర్షం కురిసింది. మండల కేంద్రంతో పాటు వెంకటాపూర్, రాచర్లతిమ్మాపూర్, రాచర్లబొప్పాపూర్, అల్మాస్‌పూర్, రాజన్నపేట, అక్కపల్లి తదితర గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి పోయింది. ధాన్యం కుప్పల చుట్టూ వరద నీరు చేరింది. వరద నీటిని తొలగించేందుకు రైతులు ఇబ్బందులు పడ్డారు. కొట్టుకుపోయిన ధాన్యం సేకరించి ఆరబెట్టారు. అధికారులు కొనుగోళ్లను వేగవంతం చేసి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

కొనుగోలు కేంద్రాల్లో మొలకెత్తుతున్న ధాన్యం

చందుర్తి, మే 17 (ఆంధ్రజ్యోతి): ఆరుగాలం కష్టపడి పంట పండించిన అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారు. ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకొచ్చి నెలరోజులు గడుస్తున్నా కొనుగోల్లు నత్తనడకన సాగడంతో, ధాన్యం కుప్పల వద్దనే రైతులు రాత్రిబవళ్లు కాపలా కాస్తున్నారు. నాలుగైదు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షంతో చందుర్తి, మల్యాల, బండపల్లి, లింగంపెట గ్రామాల్లో ధాన్యం తడిసి మొలకలొస్తున్నాయి. వర్షం తగ్గగానే కవర్లు తీసి ధాన్యం ఆరబెట్టడం, రాత్రి కాగానే మళ్లీ కవర్లు కప్పడం పనిగా మారింది. ధాన్యం తడిసి మొలకలు వస్తున్న ఇంత వరకూ అధికారులు మాత్రం ఇటువైపు కన్నెత్తి చూడటం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కురుస్తున్న వానలతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ధాన్యం తూకం వేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు


కొనుగోలు కేంద్రంలో మొలకెత్తిన ధాన్యం

గాస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోల వేగవంతం చేలయాలని రైతులు కోరుతున్నారు.

మహిళాశక్తి చీరలు, యూనిఫాంలు సకాలంలో అందించాలి


వినతి పత్రాన్ని అందిస్తున్న నాయకులు

సిరిసిల్ల రూరల్, మే 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం తయారుచేయిస్తున్న ఇందిరా మహిళాశక్తి చీరలతోపాటు స్కూల్ యూనిఫాంల ఆర్డర్‌లు తీసుకున్న వారందరు సకాలంలో తయారు చేసి అందించాలని చేనేత జౌళిశాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వర్‌రావు, టెస్కో జనరల్ మేనేజర్ అశోక్‌రావులు కోరారు. సిరిసిల్ల పట్టణం బీవైనగర్‌లోని చేనేత జౌళిశాఖ కార్యాలయంలో శనివారం ఇందిరా మహిళాశక్తి చీరలతయారీపై యాజమానులు, ఆసాములు, మ్యాక్స్ సొసైటీల అధ్యక్షులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. చీరలు, స్కూల్ యూనిఫాంల తయారీలోని లోపాలను అడిగితెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్లలో స్కూల్ యూనిఫాంల కోసం కోటి మీటర్ల తయారీకి ఇచ్చామని దానిని మే 31లో పూర్తి చేయాలని కోరారు. అలాగే సిరిసిల్లలో ఇందిరా మహిళాశక్తి పథకం కింద చీరల తయారీ కోసం 131 మ్యాక్స్ సంఘాలకు 4.42కోట్లు మీటర్లు తయారుచేయడానికి ఆర్డర్‌లను ఇచ్చామన్నారు. చీరల తయారీలో ఆలస్యం చేయకుండా వేగంగా తయారుచేసి ఆగస్టు 31లో అందించే చర్యలు చేపట్టాలని కోరారు. ఎలాంటి సమస్యలున్నా మాదృష్టికి తీసుకరావాలని కోరారు. ఈ సమావేశంలో వస్త్ర పరిశ్రమల యాజమానులు మంచే శ్రీనివాస్, అడెపు భాస్కర్, శంకర్, సుభాష్, మండల సత్యం, వేముల దామేదార్ తదితరులు పాల్గొన్నారు.

మరమగ్గాల కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిరిసిల్లలో మరమగ్గాల కార్మికుల సమస్యలను పరిష్కరించడంతో పాటు కూలి పెంచి రావాల్సి సబ్సిడీలను అందించాలని సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని చేనేత జౌళిశాఖ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశానికి హాజరైన చేనేత జౌళిశాఖ జాయింట్ డైరెక్టర్ ఎన్ వెంకటేశ్వర్‌రావు, టెస్కో జీఎం అశోక్‌రావులను సీఐటీయూ నాయకులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్, వార్పిన్ యూనియన్ అధ్యక్షుడు సిరిమల్లె సత్యం తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో నేత కార్మికుడి ఆత్మహత్య

సిరిసిల్ల క్రైం, మే 17 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని సాయినగర్‌లో మేరుగు సాగర్(38) అనే నేత కార్మికుడు అప్పుల బాధతో శుక్రవారం అర్ధరాత్రి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సాయినగర్‌లోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటూ సాగర్ పవర్‌లూం కార్మికుడిగా పనిచేస్తున్నాడు. సాగర్ భార్య అస్మితకు నాలుగుసార్లు సర్జరీ కాగా, కూతురు మధుప్రియకు కిడ్నీలో స్టోన్స్‌కు సర్జరీ అయింది. ఇందుకు రూ.5 లక్షల వరకు అప్పులు అయ్యాయి. అయినప్పటికీ భార్య, కూతురు అనారోగ్యంతోనే ఉన్నారు. సాగర్‌కు నెలలో 15నుంచి 20 రోజుల పని మాత్రమే ఉంటోంది. దీంతో సంపాదన లేక ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. ఇంట్లో కుటుంబ సభ్యులు అందరూ నిద్రిస్తున్న సమయంలో సాగర్ ఉరివేసుకున్నాడు. అర్ధరాత్రి దాటాక భార్య అస్మిత గమనించి చుట్టుపక్కల వారికి, బంధువులకు సమాచారం అందించింది. శనివారం తెల్లవారుజామున మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని అద్దె ఇంట్లోకి ఉంచేందుకు యజమాని అంగీకరించకపోవడంతో సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూనగర్‌లో గల ఓ కమ్యూనిటీ హాలులో ఉంచారు. అంత్యక్రియలకు డబ్బులు లేకపోవడంతో విరాళాలు సేకరించి పూర్తిచేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సీఐ కె. కృష్ణ తెలిపారు.


సాగర్(ఫైల్)

ఘనంగా పోచమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవం

సిరిసిల్ల టౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి) : సిరిసిల్ల పట్టణం పోచ్చమ్మ దేవాలయం వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు, ఆలయాల కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్, శివసాయిబాబ దేవాలయం చైర్మన్ నారాయణ, విశ్వనాథ దేవాలయం చైర్మన్ చేపూరి జనార్ధన్, కాంగ్రెస్ నాయకుడు గుండ్లపెల్లి గౌతమ్ పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయ వార్షికోత్సవం..

ఎల్లారెడ్డిపేట, మే 17 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

దమ్మన్నపేట వాసికి డాక్టరేట్ ప్రదానం


డాక్టరేట్ అందుకుంటున్న రవి

గంభీరావుపేట, మే 18 (ఆంధ్రజ్యోతి) : గంభీరావుపేట మండలం దమ్మన్నపేటకు చెందిన బిజ్జి రవి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. తెలంగాణలో సమగ్ర మత్స్య అభివృద్ధి పథకం-మూల్యాంకనం అవగాహన అనే అంశంపై చేసిన పరిశోధనకు వాణిజ్య శాస్త్ర విభాగం నుంచి రవికి డాక్టరేట్ ప్రదానం చేశారు. బిజ్జి రవి ప్రస్తుతం కొండపాక ప్రభుత్వ కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా కామర్స్ విభాగంలో పని చేస్తున్నారు. ఈ సందర్భంగా రవిని పలువురు అభినందించారు.

పగిలిన మిషన్ భగీరథ పైపు

ఎల్లారెడ్డిపేట, మే 17 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్‌పూర్ గ్రామ శివారులో శనివారం మిషన్ భగీరథ పైపు పగిలిపోయింది. నీరు ఆకాశనంటేలా పైకి ఎగిసి పడింది. సుమారు గంట పాటు నీరంతా వృధాగాపోయింది. సమాచారం అందుకున్న సంబంధిత శాఖ అధికారులు మరమ్మత్తు పనులను చేపట్టారు.

పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ముస్తాబాద్, మే 17 (ఆంధ్రజ్యోతి) : ముందస్తు అడ్మిషన్ చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, అనుమతులు లేని ప్రైవేటు పాఠశాలలను సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం కళ్యాణ్‌కుమార్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా ముందస్తు బుక్స్, అడ్మిషన్ చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ప్రైవేటు పాఠశాలలు ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తున్నాయని వాటిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రైవేటు పాఠశాలలపై ప్లే గ్రౌండ్ ఫిట్నెస్ బస్సులపై అధికారులు దృష్టి పెట్టాలని లేకుంటే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలి

సిరిసిల్ల రూరల్, మే 17 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు, కార్పొరేట్‌లకు దీటుగా కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను తల్లిదండ్రులు, చేర్పించాలని నెహ్రూనగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని నెహ్రూనగర్‌లో ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి విద్యార్థుల వివరాలను తల్లిదండ్రులు అడిగి తెలుసుకోని పాఠశాలలో చేర్పించుకున్నారు. అలాగే ప్రధాన కూడళ్లలో సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న వసతులపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు వాసాల హరిప్రసాద్, నందిని పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డుల కోసం పాదయాత్ర

ముస్తాబాద్, మే 17 (ఆంధ్రజ్యోతి): కొత్త రేషన్‌కార్డులను ప్రభుత్వం వెంటనే మంజూరుచేయాలని డిమాండ్ చేస్తూ సిరిసిల్లకు చెందిన అలువాల రాములు అనే సామాజిక కార్యకర్త పాదయాత్ర చేపట్టారు. సిరిసిల్ల పరిధిలోని రగుడు వద్ద గల అంబేడ్కర్ విగ్రహం నుంచి ముస్తాబాద్ వరకు అలువాల రాములు చేపట్టిన పాదయాత్ర శనివారం చేరింది.ఈసందర్భంగా అలువాల రాములు మాట్లాడుతూ ఇటీవల కొత్త రేషన్ కార్డులు వస్తున్నాయని చెప్పి పేదలకు అందించలేదని, వెంటనే మంజూరు చేయాలని కోరారు.

సిరిసిల్లలో క్రికెట్ స్టేడియం మంజూరు

సిరిసిల్ల టౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి) : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో క్రికెట్ స్టేడియం మంజూరు అయిందని, స్టేడియం ఏర్పాటుకు కృషి చేసిన ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలను బతుకమ్మ ఘాట్ క్రికెట్ క్లబ్(బీజీసీసీ) సభ్యులు తెలిపారు. కలెక్టర్ కార్యాలయం వెనకాల ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిలో క్రికెట్ స్టేడియం నిర్మాణం కోసం ఆదివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పట్టాను అందించనున్నారని తెలిపారు. క్రికెట్ స్టేడియం కోసం కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డికి బతుకమ్మ ఘాట్ క్రికెట్ క్లబ్(బీజీసీసీ)అధ్యక్షుడు కొండికొప్పుల రవి, ప్రధాన కార్యదర్శి జంగిటి మధు, సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎస్సై రాహుల్‌రెడ్డి

కోనరావుపేట, మే 17 (ఆంధ్రజ్యోతి) : యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కోనరావుపేట ఎస్సై రాహుల్ రెడ్డి అన్నారు. కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో కేపీఎల్ క్రికెట్ మండల స్థాయి క్రీడలను శనివారం ప్రారంభించి మాట్లాడారు. యువత గంజాయికి అలవాటు పడకుండా క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు దేహ దారుఢ్యం స్నేహ సంబంధాలు పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కేపీఎల్ నిర్వాహకుడు తీగల వెంకన్న, క్రీడలకు సహకరించిన మాజీ సర్పంచ్ కెంద గంగాధర్, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, ప్రజాప్రతినిధులు మల్యాల దేవయ్య, కదిరే శ్రీనివాస్, బొజ్జ మల్లేశం, మహేందర్, అనుపాటి బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

- మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్, కాంగ్రెస్ నాయకులు

తంగళ్లపల్లి, మే 17 (ఆంధ్రజ్యోతి): తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ నేరెళ్ల నర్సింగంగౌడ్ హామీ ఇచ్చారు. తంగళ్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వారి ధాన్యాన్ని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తడిసిన వరి ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని, రైతులు ఆందోళన చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల పర్శరాం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, జిల్లా కార్యదర్శి సత్తు శ్రీనివాసరెడ్డి, నాయకులు కట్కం రాజశేఖర్, కొత్త రవి గౌడ్, మందాటి తిరుపతి యాదవ్, కిషన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.